



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక · PEN POWER TELUGU DAILY · ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 191 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 18 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 191 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 18 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## తప్పు మీది కాదు... ఈవీఎంలది

- కూటమి ప్రభుత్వంపై రోజా విమర్శలు
- రాష్ట్రంలో మెడికల్ కాలేజీలకు మంగళం పాడేశారని వెల్లడి
- స్కూళ్లను కూడా ఎత్తివేస్తున్నారంటూ విమర్శలు
- బాగుందయ్యా బాగుంది అంటూ వ్యంగ్యం



పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా కూటమి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో వైద్య కళాశా లలకు మంగళం పాడేశారని, రైతు భరోసా కేంద్రాలను కూడా ఎత్తివేస్తున్నారని, ఇప్పుడు పాఠశాలల వంతు వచ్చిందని పేర్కొన్నారు. అయినా, విద్య ప్రభుత్వ బాధ్యత కాదు అని మీరు ముందే చెప్పారు లెండి... తప్పు మీది కాదు, తప్పంతా ఈవీఎంలదే అని ఎద్దేవా చేశారు. "ఐదు

వివరాలు 2లో..

## వైవీ సుబ్బారెడ్డి తల్లి మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

- అనారోగ్యంతో బాధపడుతున్న వైవీ సుబ్బారెడ్డి తల్లి
- సోమవారం వేకువజామున కన్నుమూత
- మేదరమెట్లలో అంత్యక్రియలు
- హాజరుకానున్న జగన్!



పెన్ పవర్ డెస్క్:వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తల్లి య ర్రం పిచ్చమ్మ (85) ఈ వేకువజామున కన్నుమూసిన సంగతి తెలిసిందే. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.వైవీ సుబ్బారెడ్డికి మాతృవియోగం కలగడం పట్ల వైసీపీ అధినేత జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పిచ్చమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. కాగా, వైవీ సుబ్బారెడ్డి తల్లి అంత్యక్రియలు రేపు బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఉదయం 10.30 గంటలకు జరగనున్నాయి. పిచ్చమ్మ అంత్యక్రియలకు జగన్ కూడా హాజరవుతారని తెలుస్తోంది.

## వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతున్నారు

- సభా సమావేశాల నుంచి నేడు వైసీపీ సభ్యుల వాకౌట్
- బయట ఉన్న వైసీపీ సభ్యులను మార్షల్స్ సాయంతో లోపలికి తీసుకురావాలన్న లోకేశ్
- చైర్మన్ కు ఆ అధికారం ఉందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:వైసీపీ హయాంలో టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపేందుకు ప్రయత్నించారని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ఇప్పుడు ఆ అంశంపై సభలో చర్చలో పాల్గొనకుండా, వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతున్నారని ధ్వజమెత్తారు. శాసనమండలిలో 2019-24 మధ్య అవినీతి, అక్రమాలపై చర్చను నిరసిస్తూ వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందించారు.

వివరాలు 2లో..

## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో రూ. 250 కోట్ల అవినీతి

- ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు
- ఆ సమయంలో మాట్లాడిన డిప్యూటీ సీఎం
- మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందన్న పవన్



పెన్ పవర్ డెస్క్:ఏపీ ఉపాధి హామీ పథకంలో గత వైసీపీ ప్రభు త్వ హయాంలో భారీగా అవినీతి జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీలో ఆరోపించారు. ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందని పవన్ పేర్కొన్నారు.ప్రభుత్వం ఇప్పటివరకు 564 మండలాల్లో ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిందని తెలిపారు. ఈ పరిశీలన లో అనేక అవకతవకలు

వివరాలు 2లో..

# త్రిభాషా విధానంలో తప్పేముంది?

- వివాదాస్పదంగా మారిన త్రిభాషా విధానం
- ఏపీ అసెంబ్లీలో చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు
- త్రిభాషా విధానాన్ని సమర్థించిన వైనం
- ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత ఉపయోగం అని వెల్లడి



పెన్ పవర్ డెస్క్: అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన లఘు చర్చలో 'స్వర్ణాంధ్ర విజన్-2047'లో భాగంగా రూపొందించిన నియోజకవర్గాల-2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించి, ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు, వివాదాస్పదంగా మారిన త్రిభాషా విధానం అంశంపై తమ వైఖరి వెల్లడించారు. త్రిభాషా విధానంలో తప్పేమీ లేదని అన్నారు. భాష అనేది కేవలం కమ్యూనికేషన్ కు మాత్రమేనని, భాష అనేది భావవ్యక్తీకరణ సాధనం అని వివరించారు. "ఇంగ్లీష్ మీడియంతో నాలెడ్జ్ వస్తుందని చెబుతున్నారు. కానీ, మాతృభాషలో చదువుకున్న వారే ప్రపంచ వ్యాప్తంగా రాణించారు. భాష ఏదైనా సరే, దాన్ని ద్వేషించడంలో అర్థం లేదు. మన విషయానికొస్తే... మన మాతృభాష తెలుగు, మనకు హిందీ జాతీయ భాష, అంతర్జాతీయ భాష ఇంగ్లీష్. మన వాళ్లు జపాన్, జర్మనీ, ఇతర దేశాలకు వెళుతున్నారు. అవసరమైతే ఆ భాషలను మనం నేర్చుకుంటే ఉద్యోగావకాశాలు ఇంకా పెరుగుతా యి. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత ఎక్కువ ఉపయోగం ఉంటుంది" అని చంద్రబాబు వివరించారు. కాగా, త్రిభాషా విధానాన్ని తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో, ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## తెలంగాణ ప్రజా ప్రతినిధులకు టీటీడీ శుభవార్త

- ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం
- మార్చి 24 నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు
- సోమ, మంగళవారాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం
- బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం

వివరాలు 2లో..



## అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు

- సభను నడపడంలో ప్రభుత్వం విఫలమైందన్న అక్బరుద్దీన్
- సభలో మాట్లాడదామంటే మైక్ ఇవ్వడం లేదని ఆగ్రహం
- సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం కూడా ఇవ్వలేదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి, కానీ గాంధీ భవన్‌లా కాదని మజ్లిస్ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. సభ నడుపుతున్న తీరును నిరసిస్తూ మజ్లిస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.శాసనసభను నడపడంలో ప్రభుత్వం విఫలమైందని అక్బరుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. సభలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా? అని ప్రశ్నించారు. ఇది గాంధీ భవన్ కాదు... తెలంగాణ శాసనసభ అని గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు.

వివరాలు 2లో..

## బెంగాల్‌లో మమతా బెనర్జీ శాంతిభద్రతలను కాపాడలేకపోయారు

- కుంభమేళా సందర్భంగా మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు సరికాదన్న యోగి
- బెంగాల్‌లో రెండు వర్గాల మధ్య పోరును అడ్డుకోలేకపోయారని విమర్శ
- కర్ఫ్యూ విధించినా నేరాలను నివారించలేకపోతున్నారని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:పశ్చిమ బెంగాల్‌లో ముఖ్య మంత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో శాంతిభద్ర తలను కాపాడలే కపోయారని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విమర్శిం చారు. హెూలీ సందర్భంగా బెంగాల్‌లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. బీర్భమ్ లో రెండు వర్గాలకు చెందిన ప్రజల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణపై యోగి స్పందించారు .ప్రయాగ్ రాజ్‌లో మహా

వివరాలు 2లో..



## గోమాతల్లో మాగ్నెటిక్ పవర్ ఉంటుంది... అది క్రిములను నిర్మూలిస్తుంది

- భిల్వారాలో తులసి గోశాల నిర్మాణానికి భూమి పూజ
- హాజరైన పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా
- గో సంరక్షణ జరగకపోతే వ్యవసాయం నాశనమవుతుందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా గోసంరక్షణ ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గోమాతల్లో అయస్కాంత శక్తి (మాగ్నెటిక్ పవర్) ఉంటుందని చెప్పారు. ఆ అయస్కాంత శక్తి సూక్ష్మ క్రిములను నిర్మూలిస్తుందని అన్నారు. భిల్వారాలోని శంభుపురా

వివరాలు 2లో..



## ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ... చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లిన పవన్



- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం
- పలు కీలక నిర్ణయాలు తీసుకున్న చంద్రబాబు కేబినెట్
- కేబినెట్ భేటీ ముగిశాక చంద్రబాబుతో పవన్ ప్రత్యేక సమావేశం

పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీ ముగిశాక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... సీఎం చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లారు. చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అంతకుముందు కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. టీచర్ల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లును ఆమోదించింది. రాజధానిలో భూ కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయాలకు కూడా నేటి మంత్రి వర్గ సమావేశం ఆమోదం తెలిపింది. చేనేత కార్మికుల ఇళ్లకు 200 యూనిట్ల వరకు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం లభించింది. నంబూరులో వీవీఐటీయూ విద్యాసంస్థకు ప్రైవేట్ వర్సిటీ హెూదా

వివరాలు 2లో..

## కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ

- అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం
- కేటీఆర్, హరీశ్ రావుతో తీన్మార్ మల్లన్న సమావేశం
- బీసీ నేతలతో కలిసి కేటీఆర్‌కు మల్లన్న మెమొరాండం



పెన్ పవర్ డెస్క్:అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బహిష్కృతనేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమా ర్)... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావుతో భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ నేతలను కోరారు. బీసీ నేతలతో కలిసి కేటీఆర్‌కు మల్లన్న

వివరాలు 2లో..

**ఎడిటర్ వ్యూ**

## ముదురుతున్న భాషా విధానం

దేశంలో భాషా వివాదం రాజకీయ రంగు పులుముకుంది. తమిళనాడులో ఎలాగైనా హిందీ అమలు జరగాల్సిందేనని కేంద్రం భావిస్తోంది. అయితే అందుకు అవకాశం లేదని, హిందీ భాషను అమలు చేసేదేలేదంటూ తమిళనాడు డీఎంకే సర్కార్ కరాకండిగా చెబుతోంది. దీంతో ఎటూ తేల్చుకోలేని అన్నాడీఎంకే సైతం కేంద్రం పెత్తనం ఏమిటనే వాయిస్ వినిపిస్తోంది. అయితే త్రి భాషా వివాదం రగులుతున్న సమయంలో అనూహ్యంగా గుగూల్ సీఈఓ సుందర్ పిచాయ్‌ను ఇందులోకి లాగారు. భాషల రాజకీయ యుద్ధంలోకి పిచాయ్‌ను ఎందుకు తీసుకొచ్చారనేది ఇప్పుడు హాట్ టాఫిక్ గా మారింది.నియోజక వర్గాల పుర్విభజనతో పాటుగా త్రిభాషా విధానంపై తమిళనాడులో గత కొద్ది రోజులుగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ త్రిభాషా విధానంపై చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లయింది. పిఠాపురంలో శుక్రవారం జరిగిన పార్టీ ఆవిర్భావసభలో పవ న్ కల్యాణ్ మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వం హిందీని కేంద్రం రాష్ట్రం పై బలవంతంగా రుద్దుతోందంటూ వ్యతిరేకించడాన్ని తప్పుబట్టారు. దక్షిణాదిపై కేంద్రం హిందీని బలవంతంగారుద్దుతున్నారని మాట్లాడుతున్న ప్పుడు తమిళ సినిమాలను హిందీలోకి డబ్బింగ్ ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై డీఎంకే కూడా ఘాటుగా స్పందించింది.భాషా విధానంపై తమిళనాడు వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారని పార్టీ అధికార ప్రతినిధి సయిాద్ హాఫీజుల్లా అన్నారు. వ్యక్తిగతంగా హిందీ, ఇతర భాషలను నేర్చుకోవడాన్ని తాము ఎన్నడూ అడ్డుకోలేదన్నా రు. ఆసక్తి ఉన్న వాళ్లు నేర్చుకోవడం కోసం ఇప్పటికే తమ రాష్ట్రంలో హిం దీ ప్రచార సభలను నిర్వహిస్తున్నామన్న ఆయన అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఎన్ఈపీ, పీఎం శ్రీస్కూల్స్ వంటి విధానాలతో రాష్ట్ర ప్రజలపై హిందీ భాషను రుద్దడాన్నే తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.కాగా 1938 నుంచే తమిళనాడులో హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ద్విభాషా విధానాన్నే అమలు చేస్తామని ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో చట్టాన్ని కూడా అమలు చేసుకున్నామని మరో సీనియర్ నేత ఎళంగోవన్ అన్నారు. 1968లో బిల్లు ఆమోదం పొందినప్పుడు పవన్ కల్యాణ్ ఇంకా పుట్టి ఉండరని, తమిళ రాజకీయాలపై ఆయనకు అవగాహన లేకపోయి ండొచ్చంటూ కాస్త ఘాటుగా స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను సమర్థించే వారు, వ్యతిరేకించేవారు చేసే ప్రకటనలతో ఈ వివాదం మరిం త ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.అయితే స్టాలిన్ ప్రభుత్వం ఈ వివాదాన్ని మరింత రాజేసేలాగే కనిపిస్తోంది. బడ్జెట్ ప్రసంగం పాఠంపై రూపీ స్థానంలో తమిళ గుర్తును ఉం చడం తాజా మలుపు. ఈ చర్య ద్వారా స్టాలిన్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ నేతలను మరింత రెచ్చగొట్టినట్లయింది. మరోవైపు నియోజక వర్గా ల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే అన్యాయం పై ఈ నెల 22న ఏర్పాటు చేసిన సదస్సుకు దక్షిణాదిలోని దాదాపు అన్ని పార్టీలు మద్దతు పలుకుతున్నాయి. ఇప్పటికే తెంగాణ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి పూర్తి మద్దతు ప్రకటించగా, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా మద్దతు తెలిపింది.తాజాగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఈ సమావేశానికి మద్దతు తెలిపారు. మరోవైపు ప్రతిపక్ష ఇండియా కూటమి భాగస్వామి అయిన డీఎంకే ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి తాము తప్పక హాజరవుతామని కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ప్రకటించారు. అన్నిటికి మించి ఒడిశాలో దాదాపు పాతికేళ్ల పాటు అధికారంలో కొనసాగిన, ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న బిజూ జనతాదళ్ కూడా ఈ సమావేశానికి హాజరవుతుండడం విశేషం. ఈ సమావేశం ద్వారా స్టాలిన్ మరోసారి ప్రతిపక్షాలను ఒక్కతాటిపైకి తేవడంతో పాటు హిందీ వ్యతిరేక ఆందోళనలతో కలిపి వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకొంటున్నారు.దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క ఏపీ సీఎం, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం దీనిపై తన వైఖరిని స్పష్ట చేయకపోవడం గమనార్హం. ఎన్డీఏ కూటమి భాగస్వామిగా ఉండడమే అందుకు కారణంగా భావించవచ్చు. ఇంత గొడవ జరుగుతున్నా కేంద్రంలోని బీజేపీ నేతలు సన్నాయి నొక్కులతో సరిపెడుతున్నారే తప్ప ఈ రెండు ప్రధాన అంశాలపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వెనుక బీజేపీపెద్దలకు అన్ని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల మాదిరిగా తమిళనాడులో కూడా ఏదైనా రహస్య అజెండా ఉందేమోనన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేంద్రంపై పోరాటానికి తమిళ పార్టీలు ఎల్లప్పుడు ముందే ఉంటాయి. ముఖ్యంగా భాష విషయంలో అసలే వెనకడుగు వేయకపోగా.. హిందీ భాషను 1968 తమిళనాడులో ప్రవేశు పెట్టాలనుకుంటే అప్పుడు ఓ యుద్ధమే జరిగింది. తాజాగా కేంద్రం త్రి భాషా విధానాన్ని వ్యతిరేస్తూ తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా సమానికి సై అంటున్నారు. కానీ తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై మాత్రం.. హిందీ ఎందుకు కావాలో తెలుపుతూ సుందర్ పిచాయ్‌కి చెందిన ఓ వీడియోను నెట్టింట పోస్ట్ చేశారు. పాఠశాలలో తాను హిందీని ఎలా నేర్చుకున్నానో అందులో ఆయన చెప్పుకొచ్చారు. తన ఎదుగుదలకు హిందీ కూడా ఓ కారణమని ఆ వీడియోలో చెప్పకనే చెప్పారు. టెక్ దిగ్గజం మూడు భాషలు నేర్చుకోగలిగితే, అదే అవకాశం రాష్ట్రంలోని అన్ని విద్యార్థులకు అందుబాటులో ఉండాలని అన్నామలై అన్నారు. మంత్రుల పిల్లలు, మనవరాళ్ళు పాఠశాలల్లో మూడు భాషలు నేర్చుకోవడానికి అనుమతిస్తూ.. ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులు మాత్రం రెండు భాషలు మాత్రమే నేర్చుకోవాలని బలవంతం చేయడం దారుణమని అన్నామలై ఆరోపించారు.పార్టీని స్థాపించి డీఎంకేను పదేపదే వ్యతిరేకిస్తున్న నటుడు విజయ్ పార్టీ సహా.. తమిళనాడులోని ప్రధాన ప్రతిపక్షం డిఎంకే చిరకాల ప్రత్యర్థి అయిన అన్నాడీఎంకే కూడా డీఎంకే వాదనను బలపరుస్తోంది. తమిళులపై ఉచిత వ్యాఖ్యలు చేశారంటూ పార్లమెంటులో మోషన్ కూడా డీఎంకే దాఖలు చేయడంతో తమిళనాడు మొత్తం ఇపుడు ఇదే అంశంపై బీజేపీకి వ్యతిరేకంగా కౌంటర్ ఇస్తుంది. బీజేపీ మాత్రం ఇప్పటికి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునే ప్రయత్నం చేయకపోవడంతో ఈ వివాదం ఎక్కడదాకా వెళుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతున్నారు

- **మొదటి పేజీ తరువాయి**

"సభా సమావేశాల అజెండా బీఏసీ నిర్ణయిస్తుంది. అందరూ చర్చించి నిర్ణయం తీసుకున్నారు. 2019-24 మధ్య జరిగిన అవినీతి, అక్రమాలు, కుంభకోణాల అంశంపై చర్చకు అనుమతిస్తూ మండలి ఛైర్మన్ ఆదేశాలు జారీచేశారు. బీఏసీలో వైసీపీ సభ్యులు అంగీకరించారు. చర్చలో వైసీపీ సభ్యులు 2014-19 మధ్య జరిగిన పాలనపై ఆరోపణలు చేసి.. ఇప్పుడు సమాధానం ఇస్తుండగా వాకౌట్ చేస్తున్నారు. వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతారు. సమాధానానికి సమయం ఇవ్వరు. మేం సమాధానం ఇచ్చే సమయంలో సభలో ఉండరు. ఇది మొదటిసారి కాదు... పదేపదే ఈ విధంగా చేస్తున్నారు.

గతంలో మార్షల్స్ ను పెట్టి సభను నడిపించిన పరిస్థితి చూశాం. ఇప్పుడు మార్షల్స్ ను పెట్టి బయట ఉన్న సభ్యులను సభకు తీసుకురావాలని ఛైర్మన్ ను కోరుతున్నాం. ఆ అధికారం ఛైర్మన్ కు ఉంది. 2014-19 మధ్య పాలనపై వైసీపీ సభ్యులు మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి కేసులు పెట్టారో చూశాం. చేయని తప్పునకు చంద్రబాబు గారిని 53 రోజుల పాటు జైల్లో పెట్టారు. మొదట రూ.3వేల కోట్ల కుంభకోణం అన్నారు, తర్వాత రూ.300 కోట్లని, తర్వాత రూ.27 కోట్లు అని అన్నారు. చేయని తప్పునకు జైలుకు పంపారు.

అచ్చెన్నాయుడు గారిని, ధూళిపాళ్ల నరేంద్ర గారిని, కొల్లు రవీంద్ర గారిని, నారాయణ గారిని.. అందరినీ ఇబ్బంది పెట్టారు. చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం. ఇవన్నీ బయటపడతాయని భయపడుతున్నారా? ఆరోపణలు చేసి పారిపోతున్నారు. అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. మా నాయకులు చేయని తప్పులకు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపేందుకు యత్నించారు. ఆ కేసులపై చర్చించాలి. నాపైనా 23 కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. హత్యాయత్నం కేసు పెట్టారు. చర్చకు లేకుండా పారిపోయారు. ఇది సరికాదు" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## బెంగాల్‌లో మమతా బెనర్జీ శాంతిభద్రతలను కాపాడలేకపోయారు

- **మొదటి పేజీ తరువాయి**

కుంభమేళా సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు సరికాదని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని మరణోత్సవమని చేసి మాట్లాడారని విమర్శించారు. కానీ ఆమె నేతృత్వంలోని ప్రభుత్వం బెంగాల్‌లో జరిగిన రెండు వర్గాల మధ్య పోరును అడ్డుకోలేకపోయిందని యోగి ఆదిత్యనాథ్ చురక అంటించారు.మహా కుంభమేళాలో 66 కోట్లకు పైగా భక్తులు పాల్గొన్నారని, కానీ ఒక్క నేరం జరగలేదని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించే సామర్థ్యం యూపీ ప్రభుత్వానికి ఉందని ఆయన అన్నారు. కానీ బెంగాల్‌లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. యూపీలో హోలీ వేడుకలను ఆనందంగా నిర్వహించామని, బెంగాల్‌లో మాత్రం పండుగ సమయాల్లో కర్ఫ్యూను విధిస్తున్నారని విమర్శించారు.

అయినప్పటికీ నేరాలను నివారించలేకపోయారని అన్నారు. ప్రజల మనోభావాలను గౌరవించాలని అన్నారు. చెడు మనస్తత్వం కలిగిన వ్యక్తులతో కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు రావని ఆయన అన్నారు. పాలన అంటే విభజించడం కాదని గుర్తించాలని అన్నారు.

## తప్పు మీది కాదు... ఈవీఎంలది

- **మొదటి పేజీ తరువాయి**

కిలోమీటర్ల పరిధిలో గ్రామంలో ఒకే పాఠశాల ఉండాలా...? గ్రామంలో ఎన్ని బ్రాందీ షాపులైనా, ఎన్ని బెల్ట్ షాపులైనా ఉండొచ్చా...? బాగుందయ్యా బాగుంది అని ఊరంతా గుసగుసలాడుకుంటున్నారని తెలుస్తోంది" అంటూ రోజా సోషల్ మీడియాలో స్పందించారు.

## అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు

- **మొదటి పేజీ తరువాయి**

సభలో మాట్లాడదామంటే మైక్ ఇవ్వడం లేదని వాపోయారు.

అధికార పార్టీ ఇలా చేయడం సరికాదని అన్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రశ్నలను కూడా మార్చుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మజ్లిస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో రూ. 250 కోట్ల అవినీతి

- **మొదటి పేజీ తరువాయి**

బయటపడ్డాయని, ఉపాధి హామీ కింద ఖర్చు చేసిన నిధులపై అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పథకం ద్వారా వచ్చిన నిధులు లబ్ధిదారులకు చేరకుండా కొందరు మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లాయని డిప్యూటీ సీఎం ఆరోపించారు.

ఇప్పటికే మొదలైన ఆడిట్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా మిగిలిన మండలాల్లో కూడా పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పనులను సమీక్షించి, అవినీతికి కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం అనేది కేంద్రం పరిధిలో ఉంటుందని పవన్ వెల్లడించారు.

## తెలంగాణ ప్రజా ప్రతినిధులకు టీటీడీ శుభవార్త

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు ఉంటాయని టీటీడీ వెల్లడించింది. కాగా, గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రజాప్రతినిధులను అప్పటి టీటీడీ పాలకులు, అధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు స్వీకరించే విధానం అమలు కానుంది.సోమ, మంగళవారాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం కేటాయింపు ఉంటుంది. అలాగే బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం ఉంటుంది. ఒక ప్రజాప్రతినిధి తాలూకు ఒక సిఫార్సు లేఖపై ఆరుగురికి మించకుండా దర్శన అవకాశం కేటాయించనుంది. ఏపీ ప్రజా ప్రతినిధులకు ఇకపై సోమవారం దర్శనానికి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. దానికి బదులుగా ఆదివారం దర్శనం కోసం శనివారం నాడు టీటీడీ లేఖలు స్వీకరించనుంది. సుదీర్ఘంగా చర్చించి, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు టీటీడీ వెల్లడించింది. ఈ మార్పులను దృష్టిలో ఉంచుకొని సిబ్బందికి సహకరించాలని భక్తులను టీటీడీ కోరింది.

## అందులో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నా: సీఎం చంద్రబాబు

స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ పై నేడు ఏపీ అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, 10 సూత్రాలు నిర్దేశించుకుని స్వర్ణాంధ్ర విజన్ వైపు అడుగులేస్తున్నామని చెప్పారు. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలతో దేశం అభివృద్ధి బాటలో ముందుకు పోతోందని... ఈ సంస్కరణల్లో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నానని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు నెంబర్ వన్ గా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అప్పటికి వందేళ్లు పూర్తవుతాయని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం, టెక్నాలజీ, పీ4 వంటి అంశాలను విజన్ డాక్యుమెంట్ లో పొందుపరిచామని తెలిపారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మున్సిపాలిటీ, మండలాల వారీగా విజన్ ప్రణాళిక సిద్ధమైందని అన్నారు. సచివాలయం యూనిట్ గా తీసుకుని ప్రణాళిక అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు.ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అంచనాలు రూపొందిస్తామని తెలిపారు. ప్రజలే ఆస్తిగా నియోజకవర్గాల ప్రోగ్రెసివ్ విజన్ రూపొందించామని చెప్పారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. కుటుంబ జీవన ప్రమాణాలు పెరిగేలా ఆర్థిక స్వావలంబన దిశగా కృషి చేస్తున్నట్టు వివరించారు. చేపలు ఇవ్వడం కాదు... చేపలు పట్టేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యం, తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రతి కుటుంబానికి నివాస స్థలం, ఇల్లు, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యమని అన్నారు. సురక్షిత నీరు, గ్యాస్ కనెక్షన్ ఇలా అన్ని సౌకర్యాలు అందడమే లక్ష్యం అని వివరించారు. రానున్న రోజుల్లో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజి విద్యుదుత్పత్తి రంగాలు గేమ్ చేంజర్ లా మారతాయని స్పష్టం చేశారు. సంపద సృష్టికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పరిశ్రమలు తీసుకురావడమే బాధ్యతగా ఎమ్మెల్యేలు పనిచేయాలని చంద్రబాబు సూచించారు. గత ప్రభుత్వం తరహాలో పరిశ్రమలను తరిమేయొద్దని అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్ లో పెట్టగలిగామని, ఇలాంటి సమయంలో దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. 1990లోనే సమైక్యాంధ్ర ప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకొచ్చామని, చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందని వెల్లడించారు. ప్రధాని మోదీ వికసిత భారత్-2047ని అమలు చేస్తున్నారని, మనం స్వర్ణాంధ్ర విజన్-2047ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేలను భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లకు రూపకల్పన చేస్తున్నట్టు వివరించారు. 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారడమే లక్ష్యమని, తలసరి ఆదాయం రూ.55 లక్షలు సాధించేలా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేశామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్టు చంద్రబాబు వెల్లడించారు.

## గోమాతల్లో మాగ్నెటిక్ పవర్ ఉంటుంది... అది క్రిములను నిర్మూలిస్తుంది

- **మొదటి పేజీ తరువాయి**

గ్రామంలో తులసి గోశాల నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా కటారియా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గోవులను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని, గోవుల సంక్షేమం కోసం మరింత కృషి జరగాలని, పరిశోధనలు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. పూర్వం గోవులను సంరక్షించడం ద్వారా తల్లులు ఆరోగ్యంగా ఉండేవారని తెలిపారు. గతంలో రాజస్థాన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన కటారియా, గోవుల ప్రాముఖ్యతను ప్రపంచం గుర్తిస్తుందని, ప్రతి ఇంట్లో వాటిని రక్షించే రోజు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గోవులను సంరక్షించకపోతే దేశంలో వ్యవసాయం నాశనమవుతుందని ఆయన అన్నారు. పాఠ్యాంశాల్లో గోవుల గురించి చేర్చకపోవడం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

అవినీతిని నిర్మూలించడానికి మోదీ నాయకత్వం వహించడం దైవ సంకల్పమని కటారియా అభివర్ణించారు. గతంలో పేదలకు చేరాల్సిన నిధులు అవినీతి కారణంగా చేరలేదని ఆయన అన్నారు.

## ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ... చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లిన పవన్

- **మొదటి పేజీ తరువాయి**

కల్పిస్తూ ఆమోదం తెలిపింది. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. పలు సంస్థలకు భూకేటాయింపులకు కూడా నేటి కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించింది. అటు, ఎస్సీ వర్గీకరణపై రాజీవ్ రంజన్ మిశ్రా సమర్పించిన నివేదికకు కూడా కేబినెట్ ఆమోదించింది. రాష్ట్రాన్ని యూనిట్ గా వర్గీకరణ చేయాలని నివేదిక కమిషన్ ఇవ్వగా, జిల్లాను యూనిట్ గా తీసుకుని వర్గీకరణ చేయాలన్న ఎమ్మెల్యేల ప్రతిపాదనపైనా కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకోవాలని నిర్ణయించారు. 2026 జనాభా లెక్కలు వచ్చాక జిల్లాను యూనిట్ గా తీసుకుని వర్గీకరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి జాతీయ ఎస్సీ కమిషన్ కు పంపాలని నిర్ణయించారు. బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్టీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయించారు. వైఎస్సార్ జిల్లాను వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మార్చుతూ నేటి కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. పెనమలూరులోని తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరు తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు.

## కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ

- **మొదటి పేజీ తరువాయి**

మెమొరాండం అందించారు. అలాగే బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ వేదికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ పార్టీ నేతలను కోరారు. వీరి భేటీపై సోషల్ మీడియాలో భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. కాగా, పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో మల్లన్నను ఈ నెల 1న పార్టీ నుంచి కాంగ్రెస్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 5న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలని పేర్కొంది. అయితే, తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాలేదు. అందుకే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రభుత్వ శాఖల సిబ్బందికి మార్చి 18 నుండి 22వ తేదీ వరకు కంప్యూటర్ శిక్షణ

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



**ఆస్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం,మార్చి 17:** ప్రభుత్వ శాఖల నుండి ఇద్దరు లేదా ముగ్గురుకి మార్చి 18 నుండి 22 వరకు కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల నుండి ఉద్యోగుల జాబితాలను సిద్ధం చేసి సత్వరమే అందజేయాలన్నారు. కంప్యూటర్ శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటిలిన్స్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఎక్సెల్ షీట్స్, అడ్వాన్స్ టూల్స్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 18, 19 తేదీల్లో కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందికి, జిల్లా కేంద్రంలో ఉన్న ఆయా శాఖల సిబ్బందికి కలిపి 100 మంది ఉద్యోగులకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కంప్యూటర్ శిక్షణ ఉంటుందని తెలిపారు. మార్చి 20వ తేదీన టెక్కలి డివిజన్ కేంద్రంలో 40 మందికి, మార్చి 21వ తేదీన పలాస డివిజన్ కేంద్రంలో 30 మందికి, మార్చి 22వ తేదీన శ్రీకాకుళం డివిజన్ కేంద్రంలో 30 మంది ఉద్యోగులకు శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి చేసుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రజలు గ్రామ, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన పి.జి.ఆర్.ఎస్. వినియోగించుకోవాలి







- ప్రజల సమస్యలకు గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,అనకాపల్లి, మార్చి 17:** ప్రజల సమస్యలను గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కె.ఆర్.సి.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

అనంతరం జిల్లా కలెక్టరు శాఖలవారీగా పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు గ్రామ, మండల స్థాయిలో ఏర్పాటుచేసిన పి.జి.ఆర్.ఎస్ వినియోగించుకోనేలా అవగాహన, ప్రచారం కల్పించాలని తెలిపారు. పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలని, ఈ రోజు వచ్చిన అర్జీలు వచ్చే వారం నాటికి పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రజల సమస్యలకు గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కారంచూపాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించడం వలన ప్రజలకు సమయం, డబ్బు ఆదాఅవుతుందన్నారు. ప్రతి సమస్యకు జిల్లా కార్యాలయం నకు వచ్చుటకు ప్రజలు యిబ్బందులు పడతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పి.జి.ఆర్.ఎస్. లో వచ్చిన అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత యివ్వాలని తెలిపారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండాలని, అది అర్జీదారు సంతృప్తిపడే విధంగా ఉండాలన్నారు. అదికారులు అర్జీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అర్జీదారునితో స్వయంగా మాట్లాడాలన్నారు. పరిష్కరించగల అర్జీలను వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని అర్జీలగూర్చి అందుకు గల కారణాలు ధరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు. అర్జీలకు పరిష్కారం చూపడమేకాకుండా, పరిష్కారం కాని ధరఖాస్తులకు వివరంగా సమాధానం తెలియజేయుట ద్వారా ఐ వి ఆర్ ఎస్ లో ప్రజాభిప్రాయం సంతృప్తికరంగా వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి..





**కురుపాం /పార్వతీపురం, పెన్ పేర్, మార్చి 17 :** పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ప్రశాంత వాతావరణం కల్పించి సజావుగా, పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని ఆర్ సి ఎం. సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కేంద్రంలో పది పరీక్షల నిర్వహణ ను నిశితంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద గాలి, వెలుతురు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను ఉన్నవి, లేనిది చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాస్ కాపీ చేయకుండా ఇన్విజలెటర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేసవి ఉష్ణోగ్రత స్థాయి అధికంగా ఉన్న దృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన వైద్య సిబ్బందితో పాటు ప్రధమ చికిత్సకు అవసరమైన మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ముందస్తుగా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద భద్రత పరంగా 144 సెక్షన్ అమలు, తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు నిర్దేశిత సమయంలోగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్షలు జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

మార్చి 17 నుంచి 31 లేదా ఏప్రిల్ 1వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 గం.ల నుంచి మధ్యాహ్నం 12.45 గం.ల వరకు జరుగుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 10,455 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్న నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రంలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని, బస్సు సౌకర్యం లేని గ్రామాల నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని ప్రజా రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైల్వే గేట్లు గల గ్రామాల నుంచి విద్యార్థులు ముందుగా బయలు దేరేటట్లు చూడాలని ఆయన అన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించామన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు ఉంటుందని తెలిపారు. జిల్లాలో 220 పాఠశాలలకు చెందిన 10,455 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. వీరిలో 10,367 మంది విద్యార్థులు రెగ్యులర్ కాగా, 88 మంది ప్రైవేటుగా పరీక్షలకు హాజరుకానున్నారని అన్నారు. జిల్లా లోని 67 పరీక్షా కేంద్రాలకు 67 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67 మంది శాఖాధికారులు, 3 ఫ్లయింగ్ స్కాడ్ లను నియమించినట్లు తెలిపారు.

ఓపెన్ పదవ తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి 28వ తేదీ వరకు ఉదయం 09.30 గం.ల నుంచి 12.30 గం.ల వరకు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు 560 మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు ఆయన చెప్పారు. పార్వతీపురం లో 2 కేంద్రాలు, పాలకొండలో 6 కేంద్రాల్లో జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

# ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్

## నగర కాలుష్య నిర్మూలనకు విశాఖ ప్రజలు సహకరించండి

### -నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 17 :** కాలుష్య నిర్మూలనకు విశాఖ ప్రజలు సహక రించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె క్యాం పు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధా న కార్యాలయానికి చేరుకొని అందరికీ స్ఫూర్తిని చ్చారు. నగర మేయరు మాట్లాడుతూ నగరం లో కాలుష్యం నిత్యం పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు ప్రజలు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాలను ఉపయోగించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలో కాలుష్యం నిత్యం పెరిగిపోతున్న దృష్ట్యా జీవీఎంసీ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవా ణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావ రణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివి ఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమా లు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమా న్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.



## ప్రకృతి వ్యవసాయ వార్షిక కార్యచరణ ప్రణాళికలో ప్రతి ఒక్క రైతును భాగస్వామ్యం చేయాలి.

అల్లూరి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లాలమ్ భాస్కర్

-4లో

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి





## 184 అర్జీలు స్వీకరణ

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,శ్రీకాకుళం, మార్చి,17:** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తు దారుల నుండి 184 అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ, ఆర్డబ్ల్యుఎస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గృహ నిర్మాణ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి, స్త్రీ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, దేవదాయ శాఖ, భూగర్భ గనులు, ఇరిగేషన్, డ్వామా, ట్రెజరీ, సర్వే అండ్ లాండ్ రికార్డులు, తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు.

అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉన్నారు. ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డెన్,ఉపాధ్యాయులను బలిపశువులను చేస్తున్న ఐటీడీఏ అధికారులు:ఆదివాసీ పార్టీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి17:** ఐటిడిఏ అధికారులు తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలల వార్డెన్,ఉపాధ్యాయులను బలిపశువులను చేస్తున్నారని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు.గత కొంత కాలంగా ఆశ్రమ పాఠశాలలో పిల్లలు చనిపోవడం బాధకరమని,చనిపోవడానికి కారణంగా చూపుతూ,పిల్లల బంధువులను సంతృప్తి పరిచేందుకు వార్డెన్ మరియు ఉపాధ్యాయులను విధుల నుండి కొన్ని రోజులు సస్పెండ్ చేయడం తప్ప అసలు చనిపోకుండా ఉండేందుకు చర్యలు తీసుకోకపోవడం ఐటీడీఏ అధికారుల తప్పిదమని,ఆశ్రమ పాఠశాలలో వరుస సంఘటనలు జరుగుతున్న సమయంలో వార్డెన్,ఉపాధ్యాయులను మాత్రమే ఆ సంఘటనలకు బాధ్యులను చేయడం తప్పా, వారి పై అధికారులైన ఎటిడబ్ల్యూ, డిడి,పిఓ లకు బాధ్యత లేదా అని,పాఠశాలల్లో నీటి సదుపాయం లేదు,ప్రహరీ గోడలు లేవు,వాచ్ మెన్ లు, హెల్త్ అసిస్టెంట్లు నియామకం లేదు.వీటన్నికి వార్డెన్, ఉపాధ్యాయులు బాధ్యులౌతారా,గతంలో చాలా సార్లు ఈ విషయంపై ప్రభుత్వానికి తెలపామని,పాఠశాలలో నీటి సదుపాయం లేకపోవడం వల్ల పిల్లలు ఊట గెడ్డలకు, కాల్వలకు వెళుతున్నారని,పిల్లలు బయటకు వెళ్ళకుండా చూసుకోవడానికి వాచ్ మేన్ ఉండాలి,కానీ పాఠశాలలో ప్రభుత్వం వాచ్ మేన్ లను నియామించలేదు,పిల్లల ఆరోగ్యం బాగోలేకపోతే వారిని హస్పటల్ కు తీసుకొని వెళ్ళడానికి హెల్త్ అసిస్టెంట్లు ఉండాలి కానీ హెల్త్ అసిస్టెంట్లను ప్రభుత్వమే నియమించలేదు,గిరిజన సంక్షేమ పాఠశాలలో మాత్రమే ఈ నియమకాలు లేవు,అదే ఎపిఆర్,కస్తూర్బా పాఠశాలలలో సెక్యూరిటీ గార్డులను మరియు హెల్త్ అసిస్టెంట్లను నియమించారు.ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న సంక్షేమ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారాయి.అధికారులకు ఈ సమస్యలన్నీ తెలిసిన పట్టించుకోవడం లేదు,కానీ నెలకు ప్రతి వార్డెన్ దగ్గర నుండి పై అధికారులకు ఒక పిల్లవాడు నుండి రూ.55 వెళ్తున్నట్లు సమాచారం ఉందని,సంక్షేమ పాఠశాలలో సమస్యలను అధికారులు పరిష్కరించకపోతే కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని కూటమి నాయకులు కూడా ఆలోచించి,ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు.

## కే.జీ.హెచ్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

- వ్యర్థాలను, చెత్తను,ఎక్కడపడితే అక్కడ చల్లకుండా తగు జాగ్రత్తలు
- రోగులు, వారి సహాయకులు సహకరించండి
- కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ బివి రమణ



**విశాఖ దక్షిణం పెన్ పవర్ మార్చి 17 :**ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రధానిగా సేవలు అందజేస్తున్న కింగ్ జార్జ్ ఆస్పత్రికి వచ్చే రోగులు వారి సహాయకులు ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, చెత్త చదారాలను ఎక్కడపడితే అక్కడ చల్లకుండా తగు జాగ్రత్తలు పాటించా లని కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్, డిప్యూటీ కలెక్టర్ బివి రమణ అన్నారు. సోమవారం క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా ఆసుపత్రి ఆవరణలోని ఓపి విభాగం, క్యాజువాలిటీ, ఇతర వార్డ్ పరిసర ప్రాంతాల్లో శానిటేషన్, సెక్యూరిటీకి సంబంధిం చిన అంశాలపై తనిఖీలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి కి వచ్చే రోగులంతా మెరుగైన వైద్య సేవలు పొందడంతో పాటు ఇక్కడ వసతులను వినియోగించుకునే సమయంలో కూడా బాధ్యత వహించాలన్నారు. ఓపి రోగుల కోసం కలెక్టర్ అనుమతితో త్వరలో నే మరిన్ని వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్న ట్లు తెలిపారు. ఆసుపత్రిలోని పలు విభాగాల మధ్య చెత్తాచెదారాలు ఉండడం పై ఆయన శానిటేషన్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిబ్బంది ఏ రోజుకు ఆ రోజు చెత్త తొలగించాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య ఆరోగ్యశాఖ పరంగా ఆసుపత్రిలో మరిన్ని వసతులు కల్పించడంతో పాటు రోగులకు అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకుంటూ మరింత మెరుగైన సేవలు పొందేందుకు తగు చర్యలు చేపడుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ సుమతి, మేనేజర్ జి. సత్యనారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మే నెలలో 4,5,6 తేదీలలో శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ జాతర మహోత్సవాలు



**హుకుంపేట,పెన్ పవర్ మర్చి 17.**అల్లూరి జిల్లా హుకుంపేట ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత మన్యం ప్రజల ఇలవేల్పు మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవలు నిర్వహించడానికి స్థానిక సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించరు నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకోన్నారు.ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా సమీడా వెంకట పూర్ణిమ.సర్పంచ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా పాంగి అనిల్,ఉపాధ్యక్షుడిగా శోభ సాయిరాం, ట్రెజరర్ గా బొడ్డేటి శివ,ప్రధాన కార్యదర్శిగా సమ్మంగి శేఖర్,కార్యదర్శిగా వండాలి విశ్వనాథం,గౌరవ అధ్యక్షురాలుగా కొమ్మరమా, కాసులమ్మ,గౌరవ అధ్యక్షుడిగా సాగర్ రాజారావు ఎన్నికయ్యారు.మే నెలలో 4,5,6 తేదీలలో మూడు రోజులపాటు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి నూతన ఉత్సవ కమిటీ సర్పంచ్ పూర్ణిమ తెలిపారు.ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని ఆమె తెలిపారు.అన్ని గ్రామాల ప్రజలు జాతర మహోత్సవానికి విచ్చేసి అమ్మవారి కృపాకటాక్షాలను పొందుతారని జాతరను జయప్రదం చేస్తారని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో వర్తక సంఘ ప్రజలు ప్రజాప్రతినిధులు ఉద్యోగస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ వార్షిక కార్యచరణ ప్రణాళికలో ప్రతి ఒక్క రైతును భాగస్వామ్యం చేయాలి.







- అల్లూరి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లాలమ్ భాస్కర్

**పాడేరు,పెన్ పవర్ మర్చి 17.**అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం లో ప్రకృతి వ్యవసాయ 2025 వార్షిక కార్యచరణ ప్రణాళిక లో ప్రతి ఒక్క రైతును భాగస్వామ్యం చెయ్యాలని అల్లూరి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లాలమ్ భాస్కర్ రావు ఆదేశమిచ్చారు.మూడు రోజుల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు సోమవారం సిబ్బందికి శిక్షణ తరగతులు జరిగాయి.రైతు సాధికార సంస్థ వైస్ చైర్మన్ టి. విజయ్ కుమార్ జూమ్ వీడియో కాల్ ద్వారా ప్రస్తుతం రసాయన వ్యవసాయం వల్ల పర్యావరణానికి కలుగు నష్టం అదేవిధంగా వాతావరణ అత్యవసర స్థితి గురించి తెలియజేయడం జరిగింది. ఖరీఫ్ వార్షిక ప్రణాళిక, సార్వత్రిక సూత్రాలు,పలు జిల్లాల్లో ప్రకృతి వ్యవసాయ విధానములు రైతులు పండిస్తున్నటువంటి ఏ గ్రేడ్, ఏటీఎం,మోడల్ లో పండిస్తున్నటువంటి కాఫీ , మిరియాలు,పసుపు,వరి , మిరప,అరటి,శనగ, మొక్క జొన్న,మరియు కూరగాయల పంటల గురించి రైతుల విజయ గాథలను వీడియో ద్వారా సిబ్బందికి తెలిపారు.ఈ సందర్భంగా లాలమ్ భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ,హార్టికల్చర్, వాసన్ మరియు సభల్ మొదలగున్న అన్ని శాఖల సమన్వయంతో కలిసి ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు.

ఈ ప్రణాళికలో ముఖ్యంగా గ్రామాల్లో రైతు సేవా కేంద్రంలోని విలేజ్ అగ్రిక ల్చర్ అసిస్టెంట్,వి ఏ ఏ. గ్రామ సర్పంచి,గ్రామ సమైక్య సంఘం సభ్యులతో కలిసి ముందుగా గ్రామంలో ప్రకృతివ్యవసాయ ర్యాలీలు,గ్రామసభలు, నిర్వహించేలా ప్రతి ఒక్క సిబ్బంది పనిచేయాలని తెలిపారు.అలాగే ముఖ్యంగా నవధాన్యాల సాగు భూమికి ఎంతో బాగు అంటూ మార్చి, ఏప్రిల్,మే, నెలల్లో రైతులందరూ పిఎండిఎస్ పద్ధతిని అవలంబించి వారి పొలాల్లో సాగు చేయాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లోని ప్రతి ఒక్క రైతు చేత 30-35 రకాల విత్తనాలు తో (ప్రీ మాన్సూన్ డ్రై షోయింగ్) పద్ధతిని పాటిస్తే భూములు సారవంతమవుతాయని, కలుపు నివా రణజరిగి భూమిలో కర్బన శాతం పెరుగుతుందని,ప్రధాన పంటకు కావలసిన సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది పంట ఆరోగ్యంగా ఉండి రైతులకు అధిక లాభాలు చేకూర్చే విధానంలో పీఎండిఎస్ ఉపయోగపడుతుందని ఈ విధానాన్ని గ్రామాల్లోని వ్యవ సాయం చేస్తున్న రైతులందరి పొలాల్లో విత్తనాలను వేయించాలని సిబ్బందికి తెలియపరిచారు.అదేవిధంగా ఖరీఫ్ పంట మొదలుకొని 365 రోజులు భూమిలో పచ్చదనం ఉండే విధంగా చూడాలని, భూమి పచ్చగా ఉంటే జీవ వైవేద్యం పెరిగి భూమి సారమవుతుం దాని చీడపీడల ఉధృతి తగ్గుతుందని,

అదేవిధంగా ప్రతి ఒక్క సిబ్బంది మీ గ్రామాల్లో ఏటీఎం, ఏ గ్రేడ్,సూర్య మండలం మోడల్ విధానంలో మోడల్స్ ప్రతి ఒక్కరి చేత వేయించా లని తెలిపారు.స్టేట్ రిసోర్స్ పర్సన్ %ఖ% రమా ప్రభ మాట్లాడుతూ ప్రతి గ్రామ సమైక్య సంఘం పరిధిలో ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా ప్రకృతి వనరుల కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు ఘనజీవా మృతం,నీమాస్త్రం, పంటలకు కావాల్సిన కషాయాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో మోడల్ మండల టీం లీడర్ శివ లోకేష్,వాసన్ ప్రాజెక్ట్ మేనేజర్ నాయుడు,సభల్ ప్రతినిధులు మరియు రైస్స్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇ వి ఎం గొడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,అనకాపల్లి, మార్చి 17:** జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో గల ఇ వి ఎం గొడౌను ను జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీచేసారు. గొడౌను త్రైమాసిక తనిఖీలలో భాగంగా గొడౌను లో భద్రపరచిన ఇవిఎం మెషీన్లను, సి.సి. కెమెరాలు, అగ్నిమాపక పరికరాలను, భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యకమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, అనకాపల్లి రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి.నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి. శ్రీనివాసరావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాథబాబు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి టి. షణ్ముఖ్, ఐఎన్ సి ప్రతినిధి మీసాల సుబ్బన్న, సి.పి.ఎం.ప్రతినిధి జి.శ్రీరామ్, అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే నిర్వాసితుల వివరాలను అడిగి తెలుసుకున్న సబ్ కలెక్టర్



చాపరాతి పాలెం ఆలయం పరిశీలన

పాడేరు సబ్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మార్చి 17:**పెదవలసలో జాతీయ రహదారి (ఎన్ హెచ్ 516ఇ) నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన లబ్ధిదారులకు అందాల్సిన నష్టపరిహార వివరాలను పాడేరు సబ్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.సోమ వారం పెదవలస గ్రామంలో ఆయన పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడారు. జాతీయ రహదారి ఎన్ హెచ్ 516ఇ నిర్మాణంలో భూములు కోల్పోయిన లబ్ధిదారుల వివరాలు,భూ సర్వే రికార్డులను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రహదారికి ఆనుకుని ఉన్న పెదవలస ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ,చాపరాతి పాలెం ఆలయంలను పరిశీలించి తొలగింపు కోసం అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ,ఆర్ఐ మహదేవ్, వీఆర్వో సత్యమణి, గ్రామ సర్వేయర్ నాగేశ్వరరావు, హైవే సిబ్బంది లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురువారం పేసా ఉపాధ్యక్షులు కార్యదర్శుల ప్రత్యేక సమావేశం




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి17:** గూడెం కొత్త వీధి మండలంలో ఇటీవల పేసా ఎన్నికలలో గెలుపొందిన ఉపాధ్యక్షులు, కార్యదర్శులు అందరు కలిసి మండల కమిటీ ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. మండల కమిటీ ఉంటే అన్ని సమస్యల పరిష్కారానికి ఉపయోగకరంగా ఉంటుందని పలువురు పేసా ఉపాధ్యక్షులు కార్యదర్శులు నిర్ణయించారు. అందులో భాగంగా మార్చి 20వ తేది గురువారం గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఏర్పాటు చేసే సమావేశానికి అన్ని పంచాయతీల పేసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు హాజరుకావాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా రాజకీయ నాయకుల జోక్యం లేకుండా కమిటీ ఎన్నుకోవటానికి పిసా ఉపాధ్యక్షులు,కార్యదర్శులు సహకరించాలని కొర్ర భూపతి, లకే రామచంద్రుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థుల మనో వేదనను అర్థం చేసుకోండి.. బైపల్లి



**టెక్కలి, పెన్ పవర్, మార్చి17.**

ఎ పి పి ఎస్ సి గ్రూప్ 2 అభ్యర్థుల నోటిఫికేషన్లు మరియు ప్రభుత్వ ఉత్తర్వులు జీవో లు 436 ఎండ్ 77 లా వల్ల ఏర్పడిన అనిర్చితి గురించి విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, సమాంతర రిజర్వేషన్ , రోస్టార్ ఖరారు మరియు అమలుపై స్పష్టత లేకపోవడం అభ్యర్థుల్లో గందరగోళం మరియు ఆందోళన కి దారి తీసిందని అభ్యర్థులకు పారదర్శకత న్యాయం మరియు సమాన అవకాశాలు నిర్ధారించడానికి ప్రభుత్వ పెద్దలు దయచేసి త్వరగా స్పష్టత ఇవ్వాలని టెక్కలి జై భారత్ నేషనల్ పార్టీ ఇన్చార్జి బైపల్లి పరమేశ్వరరావు కోరారు. ఆంధ్రప్రదేశ్ లో గత కొన్నళ్లుగా గ్రూప్ 2 విద్యార్థులు పడుతున్న వేదనను ప్రభుత్వ పెద్దలు అర్థం చేసుకోవాలని ఏ ప్రభుత్వంలో తప్పులు జరిగిన పక్కన పెట్టీ పెద్ద మనసుతో 92000 పైగా విద్యార్థుల జీవితాలు వాళ్ల కుటుంబాల మనోవ్యధను అర్థం చేసుకుని ఎంతగానో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతను ప్రభుత్వ పెద్దలు ఆదుకోవాలనీ పరమేశ్వరరావు కోరారు. ఈ విషయాన్ని టెక్కలి సబ్ కలెక్టర్ ఎం కృష్ణమూర్తి కి వినతిపత్ర%శీ% ద్వారా తెలియ జేస్తూ పుష్పగుచ్చంను అందించడం జరిగింది.

## టెన్త్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 17 :** పార్వతీపురం చర్చి వీధిలో గల డీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పరీక్షలు జరిగే తీరును అక్కడ సిబ్బందిని ఆయన అడిగి తెలుసుకున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో ఆయన వెంట పలువురు విద్యా శాఖాధికారులు తదితరులు ఉన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు తక్షణమే రద్దు చేయాలి.






- 1/70 చట్టం అమలు పై రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి నీ ఖండించండి.
- గిరిజన సలహా మండలని తక్షణమే నియమించాలి.
- ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అప్పల నరస,
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు డిమాండ్.
- సిపిఎం పార్టీ తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రకి విశేష స్పందన

**అనంతగిరి పెన్ పవర్ మార్చి 17.** ఆదివాసి చట్టాలను ధిక్కరించి. కార్పొరేట్ కంపెనీలకు కేటాయించిన హైడ్రో పవర్ ప్రాజెక్టుల అనుమతిని తక్షణమే రద్దు చేయాలని సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ కార్యదర్శి పి. అప్పలనర్శ డిమాండ్ చేస్తారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అనంతగిరి మండలం లో ప్రజా చైతన్య యాత్రను సోమవారం నిర్వహించారు. ఆయన ప్రకటన ద్వారా అందించిన వివరాలు చిట్టెంపాడు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ప్రాంతం నుండి అనంతగిరి మండల కేంద్రం వరకు, సుమారు 5 కిలోమీటర్ల వరకు మూడు గ్రామాలను కవర్ చేస్తూ ప్రజా చైతన్య యాత్ర చేయడం జరిగిందని, పెద్ద బిడ్డ, చిన్న బిడ్డ టోకూరు పంచాయతీ నుండి అత్యధికమైన బాధిత ప్రజలు, పీసా కమిటీ సభ్యులు, గ్రామ వార్డు సభ్యులు, సర్పంచులు మాజీ సర్పంచ్లు తాజా మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసి గంగరాజు మండల కేంద్రంలో పాదయాత్ర నిర్వహిస్తూ స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు కార్యకర్తలతో ప్రజా చైతన్య యాత్ర లో చేరుకోవడం జరిగిందని అనంత గిరి తహసీల్దార్, ఎంపీడీవో కు వినతిపత్రం ను ఇవ్వడం జరిగిందని, అనంతరం ఎం.పి.డి ఓ కార్యాలయంలో జరిగిన సభకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టోకూరు పంచాయతీ సర్పంచ్ కిలో మోస్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి .అప్పల నరస మాట్లాడుతూ ఆదివాసి చట్టాలను ధిక్కరించి హైడ్రో పవర్ ప్రాజెక్టులను కార్పొరేట్ కంపెనీలకు కేటాయించడం రాజ్యాంగ యుద్ధం మని, తక్షణమే అనుమతులను రద్దు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోందని అన్నారు. అటవీ ప్రాంతాల్లో ఉన్న సహజ వనరులను దోచుకోవడానికి కార్పోరేట్ కంపెనీల అడ్డుగా ఉందని 1/70 చట్టాలను బలహీనం చేస్తున్నారని, అందుకే కొంత మంది ప్రజా ప్రతినిధులు ఆదివాసీలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, 1/70 చట్టాన్ని సవరించాలని ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి ప్రకటించిన్నప్పటి, మరో పక్క చట్టానికి వ్యతిరేకంగా కార్పోరేట్ కంపెనీల అటవీ ప్రాంతాల్లో సహజ వనరులను అప్పగించడం సరికాదని విమర్శించారు. అర్హత ఉన్న ఆదివాసులకు అటవీ, పోడు భూములకు పట్టాలివ్వకుండా తీవ్రమైన ఆంక్షలు విధిస్తున్న ప్రభుత్వాలు, ప్రవేట్ సంస్థలకు అనంతగిరి మండలంలో నాలుగు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పనులు కేటాయించడం సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకమైనదని, అన్నారు. అటవీ హక్కుల చట్టం అమలు చేయకుండా, పీసా చట్టం,1/70 చట్టం అమలో ఉన్నంత వరకు ప్రభుత్వాల చట్టవ్యతిరేక కేటాయింపులు చెల్లదని, ప్రభుత్వ వైఖరి వల్ల గ్రామాల్లో గిరిజనులు బయ భ్రాంతుల కు గురి అవుతున్నారని, (టి.ఏ.సి) గిరిజన సలహా మండలి నీ తక్షణమే నియమించాలని, గిరిజన హక్కుల, చట్టాలు అమలు పై చర్చించాలని ఆయన కోరారు.

అనంతగిరి మండలం %గ్రుజ% దీసరి గంగరాజు మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మిస్తే సుమారు 4 వేల ఎకరాల భూమి మునిగిపోయే ప్రమాదం పొంచి ఉందని, సుమారు 40గ్రామాల ఆదివాసి ప్రజలు నిర్వాహితులయ్యే అవకాశం ఉందని అన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కోసం సర్వేకు వచ్చే వారిని అడ్డుకోవాలని అయన పిలుపునిచ్చారు. పీసా కమిటీ లా అనుమతి కూడ లేకుండా అడ్డగోలుగా అటవీ ప్రాంతాల్లో కేటాయింపులు చేయడం న్యాయం కాదని, అనంతగిరి మండలంలో ప్రజా చైతన్య యాత్ర చాలా విజయవంతంగా జరుగుతుందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత ఉమ్మడి సమస్య పరిష్కరించకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో మౌలిక వసతులు లేవని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మండలం లో పర్యటిం చినాంతరం కూడా గ్రామాల్లో అభివృద్ధి నోచుకోలేదని, త్రాగ నీటి కొరత ఏర్పడిందని అన్నారు. ఈ కార్య క్రమంలో సీపీఎం నాయకులు సోమెల నాగులు, సీవేరి కొండలరావు, వంతల బుద్రయ్య, కాకర సింగులు, గెమ్మెల భీమరాజు,
పెద్ద బిడ్డ ఎంపిటిసి సభ్యులు జయశ్రీ ,
మహిళా సంఘం నాయకులు
దీసరి దేముడమ్మ, స్వాబి, కాసులమ్మ, దీసరి శ్రావణి, జన్ని దేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది





- రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అభివృద్ధి చేసే దిశగా అడుగులు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 17** :వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ లు సోమవారం వీఎంఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వి ఎం ఆర్ డి ఏ పరిధిలోని అన్ని నియోకజవర్గాల్లోను రాష్ట్ర ముఖ్యమంత్రి వారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామ న్నారు. రాష్ట్ర ఉప ముఖమంత్రి పవన్ కళ్యా ణ్ ,ఐ.టి.శాఖ మంత్రి నారా లోకేష్ ల ఆలోచ నలకు అనుగుణంగా ఆర్థిక రాజధాని విశాఖ నగరాన్ని ఇటు పర్యాటకంగా, అటు వాణిజ్యప రంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచనలతో పని చేస్తూ ఎం.పీ.లు,ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు, ప్రజ ల సహకారంతో వారందరి సలహాలు, సూచన లతో ముందడుగు వేస్తున్నామని పేర్కొన్నారు.

మొదటిసారిగా వీఎంఆర్డీఏలో ప్రజాదర్బార్ ని ప్రారంభించి, వీఎంఆర్డీఏకు చెందిన సమస్యల ను పరిష్కారదిశగా కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 122 వినతులు రాగా, వాటిలో 59ని పూర్తిస్థాయిలో పరిష్కరించామని, న్యా యపరధిలోకి వచ్చిన వాటిని తప్ప మిగిలినవి సత్వరమే పరిష్కరిస్తున్నామన్నారు. న్యాయప రమైన అంశాలను మినహా శాఖాపరంగా తీసు కునే వాటిలో ఎలాంటి అలసత్వం లేకుండా చర్యలు తీసుకుంటూ, ప్రతీ 15 రోజులకు ఒకసారి ప్రజాదర్బారు కి వచ్చిన వినతులపై సమీక్షించటం జరుగుతోందన్నారు.గత ప్రభు త్వం నిర్లక్ష్యానికి గురై, ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న సిరిపురం వీఎంఆర్డిఏ కార్యాలయానికి అభిముఖంగా ఉన్న స్థలంలో 'ది డెక్' పేరిట మల్టీ లెవల్ కార్ పార్కింగ్ భవన నిర్మాణం వేగవంతం చేశామని పేర్కొన్నారు. రూ.80కోట్ల వ్యయంతో నౌక నమూనాలో నిర్మించామని, ఇది ఉత్తరాంధ్రకు తలమానికంగా నిలుస్తుందని అవటంతో సందేహం లేదన్నారు. ఇందులో 1.90 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం, సుమారు 1.60లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కమర్షియల్ స్థల సదుపాయం ఉందని, ఈ భవనం త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామ న్నారు. వీఎంఆర్డీఏ పరిధిలోని తీర ప్రాంత కోత నియంత్రించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, మొదటి విడతగా సుమారు 1.50 ఎకరాల విస్తీర్ణంలో 6 రకాలైన గంగ, రావి, కొబ్బరి, బాదం, పరుగుడు వంటి జాతులకు చెందిన 1200 మొక్కలను దావ్ ఫౌండేషన్ సహకారంతో వీఎంఆర్డీఏ పార్కు దరి తీరంలో నాటామని వివరించారు.

వి ఎం ఆర్ డి ఏ కు చెందిన పార్కులకు వచ్చే సందర్శకులకు కనీస సదుపాయాల కల్పనలో భాగంగా రక్షిత తాగునీటిని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, దివిస్ యాజమాన్యం సహకారం తో కైలాసగిరి, సెంట్రల్ పార్కు, తెన్నేటి పార్కుల్లో ఒక్కొక్కటి రూ.16.50లక్షల వ్యయంతో రక్షిత తాగునీరు సదుపాయం కల్పించామని, త్వరలో సబ్ మెరైన్ మ్యూజియం, టియు-142 వద్ద కూడా రక్షిత తాగునీటి సదుపాయం అందుబాటులోకి తీసుకురామన్నామన్నారు. పర్యాటక కేంద్రమైన కైలాసగిరికి వచ్చే సందర్శలను మరింతగా ఆక ర్షించేందుకు అడ్వంచర్ గేమ్ జోన్ అందుబాటు లోకి తీసుకువచ్చి, రూ.2కోట్ల వ్యయంతో పిపిపి విధానంలో ఏర్పాటు చేసిన స్కై సైక్లింగ్, జిప్ లైనర్లు సందర్శకులను ఆకర్షిస్తున్నాయని వివరించారు. అలానే దేశంలోనే అతి పొడవైన గ్లాస్ వంతెన కూడా కైలాసగిరిపై త్వరలో అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు.

బీచ్ రోడ్డులో రూ.5 కోట్ల వ్యయంతో పర్యాట కులను మరింత ఆకర్షించేలా నేవీ సహకారంతో యుహెచ్ హెచ్ హెలికాప్టర్ మ్యూజియం పను లు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రారంభించేం దుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. పరవాడ దరి ఫార్మా సిటిలో తరుచూ ప్రమాదాలు జరు గుతున్న నేపథ్యంలో క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించేందుకు వీలుగా అనకాపల్లి ప్రాంతంలోనే సుమారు 7 ఎకరాల స్థలంలో హెల్త్ సిటీ ఏర్పాటుకు ప్రతిపాదించామ ని, త్వరలోనే వీటికి సంబంధించిన వివరాలు అందిస్తామన్నారు. ఇటు గ్రామీణ,అటు ఏజె న్సీల నుంచి వచ్చే బాధితులకు అనకాపల్లి సమీపంలోనే నాణ్యమైన వైద్యం లభించాల న్నది ఈ హెల్త్ సిటి లక్ష్యమన్నారు. వీఎంఆర్డీఏ పరిధిలోని ప్రాంతాల్లో సదుపాయాలు కల్పనలో భాగంగా అనకాపల్లి కొత్తూరు గ్రామం చెరువును మరింత అభివృద్ధి చేయనున్నామన్నారు. హైద రాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో ఇక్కడ ప్రజల కు ఆహ్లాదం అందించేందుకు ఉద్యానవనం, ఇతరత్రా సదుపాయాలు కల్పించేందుకు అవస రమైన ప్రణాళికలనురూపొందిస్తున్నామన్నారు.

పారిశ్రామిక, పర్యాటకంగా అభివృద్ధి చెందు తున్న విశాఖనగరం, పరిసరాల్లో మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉండేలా వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో విశాఖ నగర పరిసరాల్లో పలు లేఅవుట్లను అందుబాటులోకి తీసుకువచ్చామ న్నారు. పాలవలస, గంగసాని అగ్రహారం, అడ్డూ రు, గరివిడి, రామవరం వంటి ప్రాంతాల్లో మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఎన్టీఆర్ టౌన్ షిప్ పేరిట ఎం.ఐ.జి. ఇళ్ల స్థలాలను విక్ర యిస్తున్నామన్నారు.వీఎంఆర్డీఏకు చెందిన పార్కులను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే లతో కలిసి సందర్శించి వారు సూచించిన మేరకు సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. వీఎంఆర్డీఏ హెల్త్ ఏరినాలో రూ.28.50లక్షలు, వీఎంఆర్డీఏ సెంట్రల్ పార్కు లో రూ.8లక్షలు, వీఎంఆర్డీఏ పార్కులో రూ.40 లక్షల వ్యయంతో మౌళిక సదుపాయలు మెరుగుపరచటం, అదనపు సౌకర్యాలను కల్పిస్తు న్నామన్నారు.విశాఖ పరిసరాల్లోని తీర ప్రాంతం కోతకు గురి కాకుండా రూ.200 కోట్ల నిధుల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం, వీఎంఆర్డీఏ 90:10 నిష్పత్తితో చేపట్టే తీర ప్రాంత కోత నివారణ పథకం త్వరలో అందుబాటులోకి రానుందని, ఇందుకు సంబంధించి డీపీఆర్ ని సమర్పించా మన్నారు. విశాఖలోని ఆర్కేబీచ్, పెదజాలారిపే ట, సబ్ మెరైన్, మంగమారిపేట, భీమిలి ఇలా విజయనగరం వరకు గుర్తించిన 22 ప్రాంతాల్లో కోతకు గురి కాకుండా చర్యలు చేపడతామన్నా రు.ఉత్తరాంధ్రలో కీలకమైన భోగాపురం అంత ర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాదిలో అందుబాటులోకి రానున్న నేపథ్యంలో విశాఖ నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి పెరగకుండా ఉండేలా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానం చేస్తూ మాస్టర్ ప్లాన్ లో భాగంగా 15 అత్యంత ప్రాధాన్యత కలిగిన రహదారుల నిర్మాణానికి ప్రతిపాదించటం జరిగిందన్నారు. ఇప్పటికి వీటిలో మారికవలస రహదారి నిర్మాణం పూర్తైందని, మిగిలినవి జూన్-2026 వాటికి పూర్తి చేస్తామన్నారు.గతంలో రూపొం దించిన వీఎంఆర్డీఏ బృహత్తర ప్రణాళిక మాస్టర్ ప్లాన్ -2042పై అనేక ఫిర్యాదులు, అభ్యం తరా లు వస్తున్నాయని, వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లటం జరిగిందని, ప్రభుత్వ ఆదేశా లతో మాస్టర్ ప్లాన్ ని పారదర్శకంగా సవరించేం దుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ఈ నెలాఖరిలోగా టెండర్లు ఖరారు చేసి, ప్రజాప్ర తినిధులు, ప్రజల మంచి వచ్చిన అభ్యంతరా లను నిశితంగా పరిశీలించి, పూర్తి పారదర్శ కంగా మాస్టర్ ప్లాన్ ని సవరించటం జరుగు తుందన్నారు. అదేవిధంగా ఇటీవల గ్రామీణ ప్రాంతంలోని 14 మండలాలు వీఎంఆర్డీఏ పరిధిలోకి వీలీనమయ్యాయని, వీటిని కూడా మాస్టర్ ప్లాన్ పరిధిలోకి తీసుకువస్తామన్నారు.

వీఎంఆర్డీఏ పరిధిలో కొత్తగా ఏడు లేఅవుటు లను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తా మని, ఇవి గిడిజాల, తుంపాల, కాపులుప్పాడ, నిడిగట్టు తదితర ప్రాంతాల్లో ఈ లేఅవుట్లు తయారు చేసి, అమ్మకానికి పెడతామన్నారు.

# గృహ నిర్మాణాలకు అదనపు సాయం-హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు...

**అరకు పార్లమెంట్ జనసేన ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 17:** కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణాలకు అదనపు సాయం ప్రకటించటంతో గృహాలు నిర్మించుకున్న గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్రె వీర వెంకట్ తెలిపారు. ఆయన సోమవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ షెడ్యూల్ తెగల్లో అత్యంత వెనుకబడిన వర్గమైన పివిటిజి లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని వారి సొంతింటి కల నెరవేర్చేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు. పీఎం జాన్మన్ పథకంలో భాగంగా అర్హులైన పివిటిజి లకు భారీ సంఖ్యలో పక్కా గృహాలు మంజూరు చేసింది అని, తాజాగా కూటమి రాష్ట్ర ప్రభుత్వం వీరికి అదనంగా లక్ష రూపాయల సాయం ప్రకటించిందని తెలిపారు. ఈ మేరకు జిల్లాలో పీఎం జన్ మన్ పథకంలో 38,385 మందికి పీఎంఎవై గ్రామీణ్ పథకంలో 12,500 మంది పివీటీజి లకు లబ్ధి చేకూరానున్నదని వీర వెంకట్ మీడియాకు తెలిపారు. దీంతో ఆదిమ జాతి పివిటిజి గిరిజనులు ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని తెలిపారు. అలాగే పిఎం ఏవై గ్రామీణ పథకంలో గృహ నిర్మాణాలు చేసుకుంటున్న లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం 70 వేల రూపాయలు అదనపు సాయం అందిస్తూ ఉండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వీర వెంకట తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10 నెలలలోనే ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఇది హర్షించదగ్గ పరిణామమని ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని కొనియాడుతున్నారని ఆయన మీడియాకు తెలిపారు.



# ఎంతోమంది ప్రాణాల త్యాగమే ఫలితం విశాఖ స్టీల్ ప్లాంట్

- అసెంబ్లీలో స్టీల్ ప్లాంట్ సమస్యలపై గళం
- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ప్రారంభమైంది స్టీల్ ప్లాంట్
- అమృతరావు ,తెన్నేటి విశ్వనాథం వంటి అనేక మంది కృషి మరువలేనిది
- స్టీల్ ప్లాంట్ సంక్షోభానికి గత వైసిపి ప్రభుత్వం అవలంబించిన విధానాలు ముఖ్య కారణం
- స్టీల్ ప్లాంట్ కాపాడుకోవడం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుంది
- స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది
- స్టీల్ ప్లాంట్ పై అనేక పరిశ్రమలు ,ప్రజలు ఆధా రపడి వున్నారు
- ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలపై సమాధానం ఇచ్చిన మంత్రి భరత్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 17** :దేశంలో అత్యున్నత మైన స్టీల్ ప్లాంట్ ఆర్థిక సంక్షోభంలో వుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అసెంబ్లీ లో ప్రస్తావించారు. ఈ ఆర్థిక సంక్షోభానికి అనేక కారణాలు వున్నప్పటికి, ము ఖ్య కారణం గత ప్రభుత్వం అవలంబించిన విధానాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ ఎం.పీ లు, ఎమ్మెల్యేలు కృషి మరవలేనిదని ,స్టీల్ ప్లాంట్ కు రూ .11440 కోట్లు నిధులు మంజూరు కావడా నికి కృషి చేశారని, వారికి ఈ సందర్భంగా ధన్య వాదాలు తెలిపారు.స్టీల్ ప్లాంట్ ను కాపాడవల సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని , రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్టీల్ ప్లాంట్ 2002 నుంచి 2014 ఎటువంటి ఇబ్బంది లేకుండా నడిచినటువంటి స్టీల్ ప్లాంట్ 2014 తర్వాత తీవ్ర సంక్షోభానికి గురైందినని , దీనికి కారణం ముడిసరుకు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు, మాంగ నీస్ వంటి పలు విషయాల్లో సహకరిస్తున్నప్ప టికీ కేంద్ర ప్రభుత్వం సొంత గనులు కేటాయించ క పోవడం, ఐరన్ ఓర్, కుకింగ్ కొల్ మేజర్ సమస్యగా వున్నప్పటికి స్టీల్ ప్లాంట్ కి సొంత గనులు లేక పోవడం ఈ సంక్షోభానికి కారణం అని తెలిపారు దేశంలో ఉన్న ప్రైవేటు ప్లాంట్లకు ప్రభుత్వం ఐరన్ ఓర్ గనులు కేటాయిస్తుందని , దురదృష్టవశాత్తు ప్రభుత్వ ఆధీనంలో నడుస్తు న్న స్టీల్ ప్లాంట్ కు కేటాయించకపోవడం ప్రశ్నార్థ కంగా మారిందని తెలిపారు. స్టీల్ ప్లాంట్ పై ఎన్నో పరిశ్రమలు ఆధారపడి ఉన్నాయని, స్టీల్ ప్లాంట్ పై విశాఖ ప్రజలుతో పాటు అనేకమంది ద ఆధారపడి ఉన్నారని ఈ సందర్భంగా అన్నా రు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి స్టీల్ ప్లాంట్ మనుగడ పై ప్రజలకు నమ్మకం కలిగిందని , రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా మరింత సహకరించా లని ఈ సందర్భంగా కోరారు.

ఈ సందర్భంగా మంత్రి భరత్ సమాధానం ఇస్తూ మార్చి చివరలో స్టీల్ మినిస్ట్రీ సెక్రటరీ స్టీల్ ప్లాంట్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు తో కలిసి చర్చిస్తారని, కేంద్ర నిధులు తో మంజూరు సమయంలో విషయా లు కూలంకుషంగా ప్రస్తావించారు అని తెలిపా రు. స్టీల్ ప్లాంట్ కు సొంతగనులు కేటాయించు టకు ప్రయత్నం చేస్తున్నామని , స్టీల్ ప్లాంట్ కా పాడుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వ సహ కారం తో పాటు స్టీల్ ప్లాంట్ మరింత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి వివరించారు.

## మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

**ఎటువంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్న విద్యాశాఖ అధికారులు**





**హుకుంపేట,పెన్ పవర్ మర్చి 17.** అల్లూరి జిల్లా హుకుంపేట మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షల కేద్రంలు ఏర్పాటు చేశారు హుకుంపేట లో మూడు కేంద్రాలు ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల.ప్రభుత్వ పాఠశాల. కే.జీ.బీ.వీ పాఠశాలలో. బాకూరు లో ఒక కేంద్రంలో పరీక్షలు జరగనున్నాయ్ మొత్తం 650 మంది విద్యార్థులు హాజరు కావాల్సింది ఉండగా. ఐదుగురు విద్యార్థులు పరీక్షలకు గై హాజరయ్యారు. తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని
హుకుంపేట స్థానిక ఎంఈఓ తెలిపారు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా. మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశారు పోలీస్ శాఖ వారు పరీక్షాల కేంద్రాల చుట్టూ ఇటువంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

## ఏఎల్.పురంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన కూటమి నాయకులు.....



గొలుగొండ పెన్ పవర్ (మార్చి 17): మండలంలో గల మేజర్ పంచాయతీ ఏఎల్.పురం పంచాయతీలో రూ.9లక్షలతో చేపట్టబోయే మూడు సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సారథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఈ ఎనిమిది నెలల కాలంలో రూ.78 కోట్లు వెచ్చించారని చెప్పారు. ఆ నిధులతో ఇప్పటి అన్ని గ్రామాల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు వంటివి నిర్మించడం జరిగిందన్నారు. కేవలం ఎల్ పురం పంచాయతీకే రూ.కోటి 27 లక్షలు కేటాయించారన్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లుగా మారాయని అన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్, ఏఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత, ఎంపిటిసి రుత్తల రామకృష్ణ, గొలుగొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, జనసేన బిసి సెల్ అధ్యక్షులు డొంగలరమేష్ , పారిశ్రామికవేత్త వెలగా కృష్ణారావు, బొద్దు జమీలు తదితరులు పాల్గొన్నారు.ం

## విద్యార్థులు అందరూ పరీక్షలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలి





స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,అనకాపల్లి, మార్చి 17: పదవతరగతి పరీక్షలకు విద్యార్థులు శతశాతం హాజరు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల తనిఖీలో భాగంగా స్థానిక ఎన్.టి.ఆర్. ఆసుపత్రి వద్ద గల భాష్యం పాఠశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టరు తనిఖీచేసారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆరోగ్యశిబిరం, భద్రత, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాల గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధించి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడును జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా పాల్గొన్నారు.

## చలివేంద్ర సెంటర్లు ఏర్పాటు చేయాలి

జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఇన్చార్జ్ వి రామకృష్ణ



గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 17: అల్లూరి సీతారామరాజు జిల్లాలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు వారికి తోడుగా వచ్చిన తల్లిదండ్రులకు అందుబాటులో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వారికి మజ్జిగ మంచినీళ్లు వంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జ్ వేముల్ పూడి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి బి.సోమరాజు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పరీక్షలు అంటే భయం లేకుండా ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు హాజరైన విద్యార్థులకు ప్రయాణంలో సహకరించాలని కోరారు.

# చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలి







కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 17 : వేసవి వేడిమి దృష్ట్యా చలివేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ చెప్పారు. వేసవి వేడిమి, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ ఎస్) తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేడిమి పెరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అత్యవసర పనులు ఉంటే బయటకు రావాలని ఆయన అన్నారు. టోపీ, గొడుగు వంటి వస్తువులు నీడ కోసం వాడాలని ఆయన అన్నారు. తెల్లని వదులు దుస్తులు వేసుకోవడం మంచిదని ఆయన చెప్పారు. ఉపాధి హామీ ప్రదేశాల్లో సైతం నీడ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వేతనదారులకు నీరు అందుబాటులో ఉంచాలని ఆయన చెప్పారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో ఉపాధి హామీ పనులు చేపట్టకుండా సమయాల్లో మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ నీరు ఎక్కువగా తాగాలని, శరీరం డీ హైడ్రేషన్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వడ దెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని ఆయన చెప్పారు. ఎక్కువ సేపు ఎండలో ఉండి అతి చల్లని పదార్థాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని ఆయన హితవు పలికారు. ఎండలో ఎక్కువ సేపు తిరిగి చల్లని నీటిని తలపై వేసుకోవడం వలన కూడా వడ దెబ్బ తగిలే అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న వేడిమి దృష్ట్యా ప్రతి ఒక్కరూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం మేరకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవడం, కొబ్బరి బొండాలు పానీయాలు తీసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 87వ వార్డ్ లో మంచినీటి కొరత



సమస్యను పరిష్కరానికి చర్యలు

జీవీఎంసీ ఈ ఈ ,ఏ ఈ తో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం భేటీ



గాజువాక :పెన్ పవర్ ,మార్చి 17 జి వి యం సి 87వ వార్డ్ లో మంచినీటి సమస్యపై రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం ఆధ్వర్యంలో జీవీఎంసీ వాటర్ డిపార్ట్మెంట్ ఈ ఈ ,ఏ ఈ తో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ , శిథిలావస్థ కు చేరిన వాటర్ ట్యాంక్ పరిశీలించారు . 87 వార్డు జనాభా సుమారు 30వేల మంది జనాభా ఉన్నారని, ఇప్పుడు సరఫరా చేస్తున్న మంచినీరు వినియోగం పెరగడం వల్ల వాడే నీరు సరిపోవడం లేదని, కొన్నిచోట్ల మంచినీటి ప్రెషర్ తక్కువ రావడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని రానున్నది వేసవకాలమని , ఇప్పుడు వస్తున్న బెట్ ఫ్లో సరిపోదని, ట్రీట్మెంట్ ప్లాంట్ లో ఉన్న ఆరు మోటర్లలో నాలుగు మాత్రమే పనిచేస్తున్నాయని, అన్ని పని చేసే విధంగా చేసి స్పేర్ ఉండే విధంగా కృషిచేయ్యాలని , పై సమస్యలను దృష్టిలో పెట్టుకొని పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని బోండా కోరారు. అనంతరం స్పోర్ట్స్ కాంప్లెక్స్ తయారు అవుతున్న ప్రాంగణంలో సిదిలావస్తకు చేరిన వాటర్ ట్యాంక్ ను తొలగించాలని గతంలో నివేదిక సమర్పించడం జరిగిందని తక్షణమే ఆ ట్యాంక్ ను తొలగించి ప్రక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలో మరో ట్యాంక్ ను పునర్నిర్మాణం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్, దాలయ్య, కడుపుట్ల శ్రీను, జాన్ రమేష్, నాగభూషణ్, సచివాలయం సిబ్బంది మహాలక్ష్మి,విశ్వకాంత్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జికే వీధిలో మొదటిరోజు పదవ తరగతి పరీక్షల్లో శతశాతం హాజరు





గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి17: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల మూడు పరీక్ష కేంద్రాలలో శతశాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లోని ఏ కేంద్రంలో 220 మంది, బి కేంద్రంలో 148 మంది, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన సి కేంద్రంలో 220 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. ఒక్క విద్యార్థిని కూడా గైర్హాజర్ కాలేదు.తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓలు తగ్గి సత్యనారాయణ, రాములు తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశారు.పోలీస్ శాఖ పరీక్షా కేంద్రాల చుట్టూ ఎటువంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ





సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి బాధితుల సమస్యలను తక్షణమే చట్టపరిధిలో పరిష్కరించాలి విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, మార్చి 17 :సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కా న్ఫరెన్సులో మాట్లాడి, సమస్యలను వివరించి, చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యా దులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'పబ్లిక్ గ్రీవియ న్స్ రిడ్రెసల్ సిస్టం కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబం ధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారు ల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాల ని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీగారు 32 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీ కరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబం ధించినవి 10, కుటుంబ కలహాలకు సంబంధించి నవి 7, మోసాలకు పాల్పడినట్లు 8, ఇతర అం శాలకు సంబంధించినవి 7 ఫిర్యాదులు ఉన్నా యన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరా లను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్త వమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలుచేపట్టాల ని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణ మే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యా దుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయా నికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్పీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే. చౌదరి, డిసిఆర్బి ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి.....

మండల తాహాశీల్దార్ ఏ.వేణుగోపాల్......



నాతవరం పెన్ పవర్ (మార్చి 17): రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్క తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలని మండల తహసిల్దార్ ఏ.వేణుగోపాల్ తెలియజేశారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలలో ఉన్న రేషన్ కార్డు కలిగి ఉన్న లబ్ధిదారులు ఐదు సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వయసు కలిగిన ప్రతి ఒక్కరూ మార్చి 31వ తేదీ లోపు ఈ కేవైసీ చేయించుకోవాలని తాసిల్దార్ తెలియజేశారు. ఈకేవైసీ చేయించుకోకుని ఎడల ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందజేస్తున్న నిత్యావసర సరుకులు తీసుకునే అవకాశాన్ని కోల్పోవడం జరుగుతుందని ప్రభుత్వం తెలియజేయడం జరిగిందని అన్నారు.కాబట్టి మీ దగ్గరలో ఉన్న చౌక దుకాణాలు వద్ద ఈకేవైసీ చేయించుకోవాలని అన్నారు.

## సర్వమత సమైక్యత ప్రతీక రంజాన్ :ఎమ్మెల్యే పల్లా







**గాజువాక:పెన్ పవర్ ,మార్చి 17** సర్వమత సమైక్యతే రంజాన్ ప్రత్యేకత అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.గాజువాక కణితి రోడ్డు,అజీమాబాద్ సున్ని జామా మసీదులో ఆదివారం ఫరీద్ కుటుంబం ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా గాజువాకలో రంజాన్ వేడుకలు,ఇఫ్తార్ విందు కార్యక్రమాలు జరగడం సర్వమత సమైక్యతతో ఉండడం ఒక నిదర్శనం అని అన్నారు.ముస్లింలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.అజీమాబాద్ మజీద్ పునర్నిర్మాణం కోసం కావాల్సిన సహకారాన్ని అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ,మరో కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు,ఫరీద్ ఫ్యామిలీ సభ్యులు హాజీ,అమీర్,వలీల్, మున్నా,హసన్ వలి, సాలేహీన్ వలి,షబ్బీర్, బుజ్జి,అక్బర్ అలీ, మదీనా వలి,ఇషాక్, మోతి,అన్సర్ వలి, జబ్బార్ నాన్న,ముర్తాజా,గోమాడ వాసు తదితరులు పాల్గొన్నారు.వేలాదిగా తరలి వచ్చిన ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.అనంతరం ముస్లింలతో కలిసి విందు స్వీకరించారు.

## రూ.32.50 లక్షల జీవీఎంసీ అభివృద్ధి నిధులతో మౌలిక వసతులకు శంకుస్థాపన





**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 17 :** జీవీఎంసీ 90వ వార్డు, కనకమహాలక్ష్మినగర్ వాసుల మరియు అసోసియేషన్ వారి విన్నపం మేర సామాజిక భవనం సమస్యను స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా స్పందించి, పశ్చిమ నియోకవర్గం శాసనసభ్యులు గణబాబు సూచన మేరకు రూ.32.50 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, నేడు శంకుస్థాపన చేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఉన్న ఈ కలను సాకారం చేసినందుకు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏఈ వెంకటలక్ష్మి, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సోమేశ్, కనకమహాలక్ష్మినగర్ అసోసియేషన్ వారు ఈ.గోపాలరావు, డిటి నాయుడు,రామ్ ప్రసాద్, పెద్ది నాయుడు, సర్వేస్వరరావు, శేషగిరిరావు, విశ్వనాధం, కృష్ణ, రవి ప్రసాద్, రామకృష్ణ, రాజకుమార్, జగన్ మోహన్రావు, సిద్ద భాస్కర్, లలిత, రమణ, మురళి, కె కె, ఏ ఎస్ ఆర్ శ్రీను, నర్సింగ్ రెడ్డి, బషీర్, రూప సుందర్ పెద్ద ఎత్తున కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడం జరిగిందని గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు వెంకట రావు.

**అనంతగిరి పెన్ పవర్ మార్చి 17.** అనంతగిరి మండలంలో పదవ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడం జరిగిందని మండల గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కూడ వెంకట రావు అన్నారు. సోమవారం ఆయన అనంత గిరి పెన్ పవర్ రిపోర్టర్ తో మాట్లాడారు. పరీక్ష కేంద్రాలు 1బాలికల ఆశ్రమ పాఠశాల (గర్ల్స్ 1) 2. కొత్తవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల 3). కొత్తూరు కేజీబీవీ పాఠశాల,4) శివలింగపురం బాలురు ఆశ్రమ పాఠశాల నాలుగు పరీక్ష కేంద్రాలకు 717 మంది పదవ తరగతి విద్యార్థులకు గాను 11 మంది గైర్హాజరయ్యారని,706 మంది పరీక్ష కేంద్రాలకు చేరుకొని సీసీ కెమేరాల కనుసందానంలో పరీక్షలు రాయడం జరిగిందని, ఇటువంటి మాస్ కాపీయింగ్ లేకుండా సిట్టింగ్ కేడర్ల మధ్య విద్యార్థులు పరీక్ష వ్రాయడం జరిగిందని తెలిపారు.

# పాయకరావుపేటలో 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్లతో నిఘా






**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో పరీక్షా కేంద్రాలకు కఠిన భద్రతా ఏర్పాట్లు**

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 17 :** జిల్లాలో ప్రారంభమైన 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు పాయకరావుపేట పోలీసులు డ్రోన్ల సహాయంతో నిఘా ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీసు బందోబస్తు చేపట్టడంతో పాటు 144 సెక్షన్ను అమలు చేశారు. పాయకరావుపేట ఎస్.హెచ్.ఓ జి.అప్పన్న ఆధ్వర్యంలో శ్రీ ప్రకాశ్, కనోస, పాయకరావుపేట జెడ్పీహెచ్ గర్ల్స్, జెడ్పీహెచ్ హైస్కూల్ వంటి ప్రధాన పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్లను వినియోగించి నిఘా పెట్టారు.

**కఠిన నియంత్రణ చర్యలు..**

పరీక్ష కేంద్రాలు చుట్టూ 144 సెక్షన్ అమలు, అనుమతి లేని వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్దకు రాకుండా చర్యలు తీసుకున్నారు. పోలీసు పెట్రోలింగ్, ప్రత్యేక బృందాలు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో క్రమం తప్పకుండా టహాలు నిర్వహిస్తున్నారు. జిరాక్స్, ప్రింటింగ్ సెంటర్ల మూసివేత అభ్యర్థుల మైనపోరా నివారించేందుకు పరీక్షల ముగిసే వరకు వాటిని మూసివేత, కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత %-% పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, పర్యవేక్షణ చేసే స్కూల్ సిబ్బందిని మాత్రమే అనుమతించడంతో పాటు ఇతరుల ప్రవేశాన్ని పూర్తిగా నిరోధించడం. ఈ నిఘా, భద్రతా చర్యలు ప్రశాంతమైన, నిష్పాక్షికమైన పరీక్షా వాతావరణాన్ని సమకూర్చేలా పోలీసులు కృషి చేస్తున్నారు.

## వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలగా పేడాడ రమణి కుమారి





**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 17 :** విశాఖపట్నం మాధవధారలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలగా పేడాడ రమణి కుమారి నియమితులైన సందర్భంగా హిందూస్తాన్ షిప్‌యార్డ్ ఐ ఎన్ టి యు సి యూనియన్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా నాయకులు, గాంధీ నగర్ మహిళలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పోతున హనుమంతురావు, దక్షిణ నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు బంగారమ్మ, పశ్చిమ నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాల పేడాడ జోష్నా, భీమిలి మహిళా నాయకులు రజనీ, శ్రీదేవి, గాయత్రీ, లక్ష్మి , సత్య, రామలక్ష్మి, మాజీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, పైడి ప్రతాప్, పప్పుల లక్ష్మణ్, సనపల కొండలరావు, రోజారాణి, లావణ్య, స్వాతి, పావని, దమయంతి, గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.ఎస్.ఆర్ మూర్తి, ధనుంజయరావు, సురేష్, శ్రీనివాసరావు, బ్రహ్మాజీ, వల్లి, గణేష్, శ్రీను, సన్యాసిరావు, లక్ష్మణ్ రావు, కృష్ణమూర్తి, రవి కుమార్, అప్పల నాయుడు, జగనకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 ఫిర్యాదులు







- సంబంధిత పోలీసు అధికారులకు తక్షణ చర్యలకు సూచనలు
- జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎల్.మోహనరావు

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 17 :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 40 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు వంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు స్వయంగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులకు తక్షణ విచారణ జరిపి, చట్టపరంగా సత్వర పరిష్కారం కల్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిశీలించి, బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటాం" అని అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి.వెంకన్న తదితర అధికారులు పాల్గొన్నారు.

## క్వారీ లారీ రైల్వే ట్రాక్‌ను ఢీకొన్న ఘటన కఠిన చర్యలు

**అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ**

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 17 :** తెల్లవారుజామున అనకాపల్లి పట్నంలోని విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి వద్ద మార్టూరు నుండి అనకాపల్లి వైపుగా రాళ్లతో వస్తున్న క్వారీ లారీ నిర్లక్ష్యంగా వెళ్ళి రైల్వే ట్రాక్‌ను ఢీకొనడంతో ట్రాక్ దెబ్బతిన్న ఘటనపై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తీవ్రంగా స్పందించారు. వారి ఆదేశాల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటనారాయణ సంబంధిత లారీని అదుపులోకి తీసుకుని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ద్వారా రూ. 1,01,730/- జరిమానా విధించారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అధిక లోడుతో ప్రయాణించే లారీ యజమానులను పిలిపించి, ప్రమాదాలకు కారణమైన, నిర్లక్ష్యంగా లారీలు నడిపిన డ్రైవర్లకు హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా క్వారీ లారీలు, గూడ్స్ లారీలు పై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా, లారీ యజమానులు మరియు డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి రవాణా నిబంధనలు, రహదారి భద్రతా నియమాలు గురించి అవగాహన కల్పించనున్నారు. జిల్లా పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, రవాణా నిబంధనలు పాటించాలని సూచిస్తోంది. నిబంధనలను ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.




## కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణాలకు అదనపు సాయం చేయటం అభినందనీయం



కాకూరు శేఖర్,ముక్కలి రమేష్,కొయ్యం బాలు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 17 :** కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు పది నెలలు కావస్తున్న గిరిజన ఆదివాసి జాతుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని గూడెం కొత్తవీధి మండల కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు కాకూరి శేఖర్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు అన్నారు. సొంతింటి కలలు నెరవేర్చేందుకు పెద్దపీట వేసిందని తెలిపారు. ఆదిమ జాతి ఆదివాసులు( పివిటిజి) లకు అదనంగా గృహ నిర్మాణానికి లక్ష రూపాయలు అదనపు సహాయం అందించటం జరుగుతుందని, అలాగే పివిటిజిలు కానీ గిరిజనులకు 75 వేల రూపాయల సహాయం గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో గిరిజన ప్రజల కోసం చేసింది సున్నా అని, అయినా మేమే అంత చేసాము అని గొప్పలు చెప్పుకుంటున్నారు అని ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే లోకల్ ఎన్నికలలో ప్రజలు కూటమికే పట్టం కడతారని జోస్యం చెప్పారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్ మార్చి 17 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## పోలీసుల దాడుల్లో 700 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం...





**కురుపాం,పెన్ పవర్, మార్చి-17,**మండలంలో దురిబిలి గ్రామ పరిసర ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఎస్సై పి. నారాయణరావు తన సిబ్బందితో కలిసి జరిపిన దాడుల్లో 700 లీటర్లు సారా తయారీకి సిద్ధంగా ఉన్నటువంటి బెల్లపు ఊటను ధ్వంసం చేసి, సారా తయారీకి వాడుతున్నటువంటి పరికరాలను స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా నాటుసారా తయారుచేసినా,అమ్మినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ వచ్చిన 48 గంటల్లో గా గ్రీవెన్స్ ఓపెన్ చేయని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం





- అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత
- అర్జీలు వచ్చిన 24 గంటలలోపు విచారణ
- పునరావృతం కాని విధంగా అధికారులు పరిష్కరించాలి.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం లో 341 విజ్ఞప్తులు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, మార్చి 17 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంట లలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉద యం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సం బంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతు లు స్వీకరించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్య లు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించా రు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీ దారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అం దువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటా యని జిల్లా కలెక్టర్ తెలిపారు.అధికారులతో సమీక్ష సమావేశం.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలను జిల్లాస్థా యి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణ మే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారా నికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



జిల్లాలో గ్రీవెన్స్ వచ్చిన 48 గంటల్లోగా గ్రీవెన్స్ ఓపెన్ చేయని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీదారుల తో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచా రాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావు లేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్య లు చేపట్టాలన్నారు.అర్జీ పునరావృతం అ య్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహిం చాల్సి ఉంటుందని హెచ్చరించారు.మార్చి 24 మరియు 25 తేదీలలో జిల్లా కలెక్టర్స్ కాన్ఫరెన్స్ ఉందని, ఇందు కోసం గతంలో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో తెలియజేసిన జిల్లాకు సంబం ధించిన విషయాలపై చేపట్టిన చర్యలతో పాటు, భవిష్యత్తు కార్యాచరణ వివరాలకు సంబంధిం చిన శాఖాపరమైన నివేదికల నోట్స్ మరియు పిపిటి లను మార్చి18 తేదిన సాయంత్రం లోగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వారికి అందజే యాలని జిల్లా అధికారులను కలెక్టర్ అదేశిం చారు. చివరగా సైన్ లాంగ్వేజ్ తో ఇంటర్మీడి యట్ ఉత్తీర్ణత పొంది, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖకు ఆన్లైన్ ద్వారా నమోదు చేసు కున్న ఏడుగురు బదిరుల విద్యార్థినీ విద్యార్థుల కు సైన్ లాంగ్వేజ్ యాప్ తో కూడిన సెల్ ఫోన్ లను జిల్లా కలెక్టర్ అందజేశారు.సోమవారం ని ర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 341 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 163 ఉండగా, పోలీసు శాఖకు సం బంధించి 27, జీవీఎంసీ సంబంధించి 85 ఉన్నా యి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 66 వినతులు వచ్చాయి.

వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

# న్యూరోసర్జరీలో అనేక మైలురాళ్లు దాటి








- న్యూరోసర్జరీ విభాగానికి డా.బాలపరమేశ్వరరా వు అని నామకరణం
- వైద్యరంగంలో డా. బాలపరమేశ్వరరావు సేవలు చిరస్మరణీయం
- కేజీహెచ్ న్యూరోసర్జరీ విభాగ నామకరణోత్స వంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- వైద్య రంగంలో పరమేశ్వరరావు సేవలను కొనియాడిన ప్రముఖులు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 17 :**ఆంధ్ర వైద్యకళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ న్యూరోసర్జన్, దివంగత డాక్టర్ సుంకర బాలపర మేశ్వరరావు అందించిన సేవలు, ఆయన పేరు వైద్య రంగ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచి పోతాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. కేజీహెచ్ న్యూరోసర్జరీ విభాగా నికి ఆయన పేరును ఖరారు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సోమవారం ఉదయం కేజీహెచ్ సూపర్ స్పెషాలిటీ బ్లాక్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విశిష్ట అతిథిగా హాజరై ప్రసంగించారు. డా. బాలపరమేశ్వరరా వు సేవను గుర్తిస్తూ ప్రభుత్వం అరుదైన గుర్తిం పునిచ్చిందని గుర్తు చేశారు. వైద్య రంగంలో ఆయన విశేషమైన సేవలను అందించారని, న్యూరో సర్జరీలో అనేక మైలురాళ్లు దాటి అరు దైన గుర్తింపును సొంతం చేసుకున్నారని పేర్కొ న్నారు. పేద ప్రజలకు వైద్య సేవలను అందుబా టులోకి తీసుకొచ్చి అందరి మన్ననలు అందుకు న్నారని, ఆయన చేసిన ఎనలేని సేవలకు గుర్తిం పుగా ఆయన పని చేసిన న్యూరో సర్జరీ విభాగా నికి ఆయన పేరు పెట్టడం అరుదైన ఘట్టమని కలెక్టర్ అభివర్ణించారు. డా. బాలపరమేశ్వరరా వును స్ఫూర్తిగా తీసుకొని భావితర వైద్యులు పేద ప్రజలకు సేవలందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పరమేశ్వ రరావు విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను అతిథుల తో కలిసి తిలకించారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్.వి. ఆదినారాయణరావు, ఆంధ్ర వైద్య కళాశాలలో న్యూరో సర్జరీ పూర్వ విభా గాధిపతి, ప్రొ. ఐ. దినకర్, డా. ఆర్. శశిప్రభ, డా. బి. సుబ్బారావు, వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిశోర్, కేజీహెచ్ సూరింటెండెంట్ డా. కె. శివానంద, ఆంధ్రవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎం. సంధ్యాదేవి, డా. ఎం. ప్రేమ్ జిత్ రే, డా. బి. హయగ్రీవ రావు, ఇతర అధికారులు, వైద్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సర కాలంలో 400 కోట్ల బిల్లులు పెండింగ్

- జీవీఎంసీ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో
- ఇంచార్జ్ కమిషనర్, కలెక్టర్ కి వినతి పత్రం





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 17 :**గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్చి 17 తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్ట ర్,మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ అయినా ఎన్.ఎస్. హరేంద్ర ప్రసాద్ కి కాంట్రాక్టర్ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు, కాంట్రా క్ట్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మా ర్చి 28 2024 నుండి మార్చి 17 2025 వరకు బిల్లులు 400 కోట్లు పెండింగ్లో ఉన్నాయి, ప్రస్తు తం ఆరు నెలల బిల్లులను కాంట్రాక్టులకు చెల్లిం పు జరిపి ఆర్థిక భారం నుండి ఆదుకోవాలని లేనిపక్షంలో పనులు జరిపించే పరిస్థితిలో లేమ ని తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు, బ్యాంకుల్లో రుణాలు తీసుకొని ప్రజలకు జీవీఎంసీకి కి ఇ బ్బంది కలగకుండా పనులను పూర్తి చేసి ఉన్నా ము, ఆర్థిక సంవత్సరం మార్చి 2025 పూర్తి అయ్యేసరికి మొత్తం బిల్లులు అన్నిటిని చెల్లిం చాలని, లేనిపక్షంలో కాంట్రాక్టులు రుణ భారం మోయలేక బ్యాంకుల ఇబ్బందులకు గురి అవు తాం అని విన్నపించారు, 2025 26 బడ్జెట్ సమావేశం జీవీఎంసీలో జరగకపోవడం వల్ల వివిధ షెడ్యూల్లో పనులు పూర్తయిన బిల్లులో చేయించుకోలేకపోతున్నాం, ముఖ్యంగా జనరల్ ఓచర్ తీసేటప్పుడు ఆ షెడ్యూల్లో బడ్జెట్ లేకపో వడం వల్ల బిల్లులు చేయడానికి ఇబ్బందులకు గురవుతున్నాం, గ్రేటర్ విశాఖ ఇన్చార్జ్ కమిష నర్ కి విన్నవించారు,

# నన్నువిమర్శించేఅర్హత నీకులేదు

- వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మోరి రవి



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 17:**-2019 ఎలక్షన్ లో నీవు ఏ పార్టీకి సపోర్ట్ చేస్తూ తిరిగావో జనాలకి తెలియదా ?

సాక్షాత్తు అప్పటి అభ్యర్థికే దొరికిపోయిన వాడివి, కానీ నువ్వు గోడమీద పిల్లివి, వైయస్సార్సీపి పార్టీ సభ్యత్వం లేకపోయినా పిలిచి జడ్పిటిసి బి ఫామ్ ఇచ్చిన సంగతి మర్చిపోయావా, నిన్ను జెడ్పిటిసి చేశారు అంతే తప్ప నాలా పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడ్డ కార్యకర్తవు కావు. నీ లాంటి గోడమీద పిల్లులు వస్తుంటాయి పోతుంటాయి కానీ నాలాంటి కార్యకర్త వైఎస్ఆర్సీపీ పార్టీ జెండా నీడలో చిరస్థాయిగా ఉంటాడు. నేను నీలా పదవుల కోసం వెంపర్లాడే వాడనైతే, నాకు రావలసిన జడ్పిటిసి పదవి నీకు వచ్చినప్పుడే అడ్డుపడేవాడిని కానీ నేను అడ్డుపడలేదు ఎందుకంటే పార్టీ అధిష్టానం అదేశాలకు కట్టుబడి కష్టపడి పనిచేసే కార్యకర్తను కాబట్టి. ప్రస్తుతం నీవు చేస్తున్న జడ్పిటిసి పదవి నాదే, ఈ విషయం చింతపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ తెలుసు. నేను నీలాగా అందితే జుట్టు లేకపోతే కాళ్లు పట్టుకునే రకం కాదు, నేను నిస్వార్థంగా పార్టీ కోసం నిరంతరం పనిచేసే కార్యకర్తనని ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు తెలుసు.నువ్వు ఎలాంటి వాడివో ప్రజలకు పార్టీ కార్యకర్తలకు పూర్తిగా తెలుసు.నీ స్వలాభం కోసం ఎంతకు అయినా దిగజారే వ్యక్తివి అని అందరికి తెలుసు.నేను వైఎస్ఆర్సీపీ మండల ప్రెసిడెంట్ గా దాదాపు 2017 నుండి 2025వరకు అనగా సుమారు 8 సంవత్సరాలు కష్టపడి పని చేశాను కాబట్టే నేటి వరకు కొనసాగుతున్నాను, అంటే నీతి నిజాయితీగా పార్టీ కోసం కార్యకర్తలు కోసం పని చేస్తున్నానని అర్థం. నీకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు. పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయాలకు బద్దుడనై నా ప్రాణం ఉన్నంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తాను పార్టీ ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ శక్తి వంచన లేకుండా కష్టపడతాను అంతే కానీ ఏదో భయపడి మాట్లాడలేదని తెలుసుకోండి.

# ఉపమాక వెంకన్న హుండీ ఆదాయం లెక్కింపు



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 17 :**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా 29 లక్షల 57,600 రూపాయలు హుండీల ద్వారా ఆదాయం సమకూరినట్లు టిటిడి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం జగన్ మోహన్ ఆచార్యులు సోమవారం సాయంత్రం తెలియజేశారు. 28 రోజులకు గాను ఈ ఆదాయం సమకూరినట్లు ఆయన తెలియజేశారు. సోమవారం ఉదయం ఆలయంలో శ్రీవారి సేవకుల ద్వారా టిటిడి విజిలెన్స్ సిబ్బంది సమక్షంలో హుండీలు తెరిచి లెక్కించడం జరిగిందని ఆయన చెప్పారు.

తిరుమల లడ్డూ ప్రసాదములు అమ్మకం ద్వారా ఐదు లక్షల రూపాయలు సమకూరినట్లు ఆయిన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటరమణ టెంపుల్ ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.ఐ

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు....

**నాతవరం పెన్ పవర్ (మార్చి 17):** సోమవారం మండలంలో గల ఎం.బెన్నవరం గ్రామంలో బాల్యవివాహాన్ని చేస్తున్న కుటుంబ సభ్యులను వివాహాన్ని నర్సీపట్నం శక్తి టీం అడ్డుకున్నారు.ఈ సందర్భంగా కుమార్తె తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి 18 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహాలు చేయాలి తప్ప బాల్య వివాహాలు చేయకూడదని చట్టరీత్యా నేరమని అటువంటివారు ఎవరైనా ప్రోత్సహించిన, బాల్యవివాహాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రావతమ్మ, సిడిపిఓ గౌరీ, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు శక్తి టీం మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# వాహన పత్రాలు తప్పనిసరి.

- చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 17:** వాహనదారులు బయట ప్రాంతాలకు వెళ్లేటప్పుడు వాహన పత్రాలు తప్పనిసరిగా తమ వెంట తీసుకువెళ్లాలని చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని వాహనాలను ముమ్మర తనిఖీలు నిర్వహించడంతోపాటు వాహనదారులకు గతంలో ఇచ్చిన చలాన్లపై ప్రభుత్వానికి కట్టాల్సిన జరిమానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న చలాన్లను తక్షణమే మీ సేవలో చెల్లించాలని సూచించారు. పాత కేసుల వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి ప్రస్తుత పరిస్థితుల్లో వాహనదారులు ఏ వృత్తిలో ఉన్నారనే వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. అదే క్రమంలో వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు రహదారి నియమాలతో పాటు వ్యక్తిగత భద్రతను పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించటం, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టులు పెట్టుకోవడం వంటి వాటి వల్ల హఠాత్తుగా సంభవించే రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం లేకుండా బయటపడగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ ధనంజయ్, కానిస్టేబుల్ కేశవరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువు ఎక్కడ,,,! సంస్కారం ఎక్కడ !

- మాటలలో అహంకారం
- చూపులలో వెటకారం
- అధికారమా ! అహంభావమా !
- పత్రికలు,ఫిర్యాదుదారులు అంటే చిన్న చూపేలా
- "చుట్టాన్ని అండగాచూపి" ట్రాన్స్ఫర్ ఆదేశాలుకూడా పక్కనపెట్టి కుర్చీ వదలని ఎడిసి జనరల్ రమణమూర్తి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 18:** చదువు సంస్కారం నేర్పిస్తుంది అహంతో అధికారం అధిష్టించినా, పైవాడు'మనవా డే' అయినా కాలం కలిసిరానప్పుడు ఆ కాలమే సమాధానం చెబుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" పలు సమస్యలు పరిష్కారానికి వేదికగా మారింది,కొంతమంది అధికారుల తీరు ఫిర్యాదుదారుల యొక్క సమస్యలపరిష్కరాన్ని మాట్లాడే పద్ధతిలోనే కొంతవరకు సమస్యకు పరిష్కారం దొరుకుతుంది, ఫిర్యాదుదారుడు కొంతవరకు సంతృప్తి చెంది అధికారుల ప్రభుత్వ తీరును అభినందిస్తున్న సందర్భాలు చాలా ఉన్నాయి. కానీ జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ జనరల్ రమణమూర్తి తీరు ఆయన మాట్లాడే పద్ధతి వ్యంగ్యాస్త్రాలు,వెటకారం ఆయన అహంభవానికి అధికార దర్పణానికి నిలువుటద్దంగా నిలిచాయి. ఎన్నో సమస్యలతో వచ్చిన ఫిర్యాదిదారుడు అధికారులు తమ సమస్యలను పరిష్కరిస్తారు అన్న నమ్మకంతో వస్తారు కానీ ఇదేమి పట్టని ఎడిసి ఆయన మాట తీరు ఫిర్యాదుదారుని మనసులో బాధపడిన చేసేది ఏమీలేక వెనుతిరగడం, పక్కవారిని కూడా నిరత్సాహపరిచింది. ఒక పత్రికా విలేకరి అడిగిన దానికి ఆయన వ్యంగ్యంగా వెటకారంగా మాట్లాడుతూ మీరు ఆర్థికంగాఉన్నవారే కదా! మీకు ప్రభుత్వ పథకాలతో పని ఏముంది మీకు ఇల్లు, వాకిళ్లుఎందుకు అంటూ వెటకారంగా అడిగాడంటే ఆ అధికారికి జ్ఞానం ఉందనుకోవాలా,,,,అలా అందరి మధ్య నవ్వుల పాలు చేసాడు. ఈ ఘటన సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సాక్షిగా జరిగింది.చాలా రోజులుగా జీవీఎంసీ కమిషనర్ ను ప్రభుత్వం నియమించకపోవడం కారణమైతే,,,జీవీఎంసీ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఉన్నప్పటికీ సోమవారం కలెక్టర్,మేయర్ పాల్గొనక పోవడంతో ఏడీసీ జనరల్ ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు.సోమవారం జరిగిన ఈ ఘటనకు ఏ డి సి జనరల్ రమణమూర్తి పై చర్యలు చేపట్టాలని, ఎన్నో సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులకు అధికారులు భరోసా కల్పించాలి గాని వారి ప్రవర్తనతో ఫిర్యాదుదారుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించకూడదని,మేము అధికారులం అనే అహంభావం ఉండకూడదని ప్రజలు కోరుతున్నారు.

## మాగ్రామానికి సిమెంటురోడ్డు నిర్మాణానికి సహకరించండి.

కొత్త వీధిగ్రామస్తులవేడుకోలు.





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 17:-** చింతపల్లి పంచాయతీలో కొత్త వీధి గ్రామానికి సిమెంటు రోడ్లు నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ చూపాలని కొత్తవీధి గ్రామస్తులు మజ్జి రాంబాబు, లకే చైతన్య, వంతల నాగేశ్వరరావు, లకే మోహనరావు, లకే మూర్తి లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేజర్ పంచాయతీ పరిధిలోని కొత్త వీధి గ్రామము ఒక భాగమని, తమ గ్రామంలో సుమారు 40 కుటుంబాలు నివాసం ఉంటున్నామని, సుమారు 38 సంవత్సరాల పాటు గ్రామంలో నివాసం ఉన్నామని, ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది ప్రజాప్రతినిధులు మారుతున్న, ఎంతోమంది ప్రభుత్వాధికారులు బదిలీలపై వస్తున్న తమ గ్రామానికి సిమెంటు రహదారులు నిర్మించడంలోని చొరవ చూపకపోవడం బాధాకరమని, ప్రజా ప్రతినిధులకు తమ ఓట్లు అవసరం తప్ప, తమ గ్రామానికి త్రాగునీటి సౌకర్యం, సిమెంట్ రోడ్లు, పాఠశాలలు నిర్మాణానికి చొరవ చూపకపోవడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి తమ కొత్త వీధి గ్రామానికి సిమెంటు రోడ్డు కల్పనతో పాటు త్రాగునీటి సౌకర్యం, విద్యా వైద్యం అందించేందుకు పాఠశాల నిర్మాణం, మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులకు 4సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**అసెంబ్లీలో చర్చించి వారి సంక్షేమానికి రూ.150 కోట్లు కేటాయించాలి.**

**జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా**




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం మార్చి 17** :కూటమి ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు జర్నలిస్టులకు 4 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఇతర సమస్యలు పరిష్కరిం చాలని పలు జర్నలిస్టు సంఘాలు నేతలు డిమాండ్ చేశారు. పలు జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సోమవారం జర్నలిస్టుల ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి నలు మూలల నుండి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలు మాట్లాడుతూ అన్ని వర్గాల గురించి శాసనసభ సమావేశంలో చర్చిస్తున్న ప్రభుత్వాలు జర్నలి స్టుల సంక్షేమంపై చర్చించిన సందర్భాలు లేవని మండి పడ్డారు. తక్షణమే వారి సమస్యలపై ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో చర్చించి వారి సంక్షేమానికి బడ్జెట్ లో రూ.150 కోట్లు కేటా యించాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల లో మాదిరిగా జర్నలిస్టులకు రూ.10వేలు చొప్పున పెన్షన్ సదుపాయం కల్పించాలని, ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాల న్నారు .రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు, అవమానాలు, తప్పుడు కేసులు నమోదవుతు న్నాయని వాటి నివారణకు తక్షణమే హై పవర్ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టుల అరకొర సంక్షేమ పథకాలు కొత్త అక్రిడేషన్లతో ముడిపడి ఉన్నాయి కాబట్టి తక్షణమే వాటి జారీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా రంగం నాల్గవ మూల స్తంభంగా ప్రధాన పాత్ర పోషిస్తుందని చెప్పారు. దానికి వెన్నుముకగా ఉన్న జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా ఉందని వారిని ప్రత్యేకత వర్గంగా గుర్తించి పలు సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, దాడుల నివారణకు చర్యలు తీసుకో వాలని నినాదాలు చేశారు. అనంతరం ముఖ్య మంత్రి పంపే ఉద్దేశంతోకలెక్టర్ కార్యాలయం లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పిజిఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ హరెంధిరప్రసాద్ కు డి మాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశా రు. ప్రభుత్వానికి పంపుతామని కలెక్టర్ తెలిపా రు.

ఈ కార్యక్రమంలో ఎల్ఎన్ఎ అధ్యక్షుడు ఈ సత్యనారాయణ,ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రాము,ఆర్, రామచం ద్రరావు,జాప్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీ నివాస్,కే.ఎం. కీర్తన్ టీజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. జార్జి, ఎం. ఎస్. రావు, ఐడిజెఎన్ రాష్ట్ర అధ్యక్షుడు టి నానాజీ, పి. మధు, ఎం. డి. రాజు,ఏపీజేయూ రాష్ట్ర నాయకులు బాలు, ఐజేయూ హరినాథ్,వాసు దేవ రావు, ఏపీఈ ఎంజేఏ చందు యాదవ్, పాలిక రవికుమార్ సామ్నా కిషోర్,ఎం. గిరి,ఎస్ సి ఆర్ డబ్ల్యూఏ నాయకులు కాళ్ళ సూర్య ప్రకాష్, సత్యనారా యణ,కె డబ్ల్యూ జెడబ్ల్యూఏ నాయకులు ప్రసా ద్,ఎస్. జగదీష్ కుమార్, ఏఎస్ ఎంఎన్ఐ ప్రధాన కార్యదర్శి ఎం. కమల్ కుమార్,సీనియర్ జర్నలిస్టులు సూర్యం, జి. శ్రీనివాసరావు, అప్ప లరాజు, సూర్య నారాయణ,తిర్లంగి హరి, జాన్, పృధ్వీరాజు,బి. ఏ. నాయుడు, ఎం.శ్రీహరి, బా లకృష్ణ, శ్రీనివాస్, అచ్యుతరావు, కనకరావు, సురేష్, ఏజెన్సీ ప్రాంతం నుండి కొండూరు అప్పలరాజు,ఏడిద ఆనందరాజు, నిమ్మగడ్డ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మేభ గ్రామంలో త్రాగునీటి కష్టాలు





**- శిధిలావస్థలో వాటర్ ట్యాంకు**
**- పెసా కమిటి ఉపాధ్యక్షులు గణపతి, గ్రామ నాయుడు భాస్కర్.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 17.**మండలంలో గల మాకవరం పంచాయతీ మేభ గ్రామంలో త్రాగునీటి కష్టాలు వర్ణనతీతం. త్రాగు నీటికీ పారేగెడ్డ నీరే ఆధారమని పెసా కమిటీ ఉపాధ్యక్షులు గణపతి, గ్రామ నాయుడు భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ.. నీటి సేకరణకు గ్రామ సమీపంలో సుమారు ఒక కిలోమీటర్ దూరంలో వెళ్ళి పారె గెడ్డ, ఊట గెడ్డల నుండి నీటిని సేకరించి త్రాగునీరుగా వినియోగిస్తున్నమని దీని వల్ల వివిధ రోగాల బారిన పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో త్రాగునీటి వనరులు లేకపోవడంతో గత రెండేళ్ల క్రితం జల జీవన్ మిషన్ నిధులు 9.50 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని, సదరు కాంట్రాక్టర్ పైపులు తెచ్చి పనులు ప్రారంభించకుండానే విడిచి పెట్టారన్నారు. గ్రామంలో 160 కుటుంబాలకు గాను సుమారుగా 650 మంది జనాభా కలిగి ఉన్నామని, పెద్ద గ్రామం కావటంతో త్రాగునీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందుల మధ్య మహిళలు నీటిని సేకరిస్తున్నారని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ వారు పనికొచ్చే నూతిలో కాకుండా పనికిరాని నూతిలో పైప్ లైన్లు వేశారని, గ్రామస్తులకు సంప్రదించకుండా వేయటం ఏమిటని వారు ప్రశ్నించారు. గిరి గ్రామాలలో త్రాగునీటి సౌకర్యం పుష్కలంగా ఉందని జిల్లా అధికారులు పత్రికల్లో ప్రకటనలు గుప్పిస్తున్నారు తప్ప త్రాగునీటి సౌకర్యం కల్పించడంలో పూర్తిగా విఫల మవుతున్నారని వారు అన్నారు. గ్రామంలో త్రాగునీటి సౌకర్యంతో పాటు సీసీ రోడ్డు, డ్రైనేజీ, అంగన్వాడి భవనాలు పూర్తిస్థాయిలో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు అన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రంగం స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జలజీవన్ మిషన్ నిధులు 9.5 లక్షలు వెనక్కి వెళ్ళిపోకుండా తక్షణమే ఆర్డబ్ల్యూ అధికారులు, ఎంపీడీవో స్పందించి గ్రామంలో పనులు ప్రారంభించి త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని వారు కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, అరకు ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా ఛైర్పర్సన్ స్పందించి గ్రామంలో నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ చలాను బీర్శ, నరసింహమూర్తి, సింహాచలం, ప్రసాద్, రమేష్, సీతారాం, సాధురం, కృష్ణ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో ప్రతిరోజు కుళాయి నీరివ్వాలి..

**వేసవి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి..**

**ముక్కు పిండి వాటర్ టాక్స్ వసూలు చేస్తున్నారు ..**

**జిల్లాలో నీటి ఎద్దుల లేకుండా చర్యలు చేపట్టాలి..**

**సబ్ కలెక్టర్ ని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..**



**కురుపాం/ పార్వతీపురం,పెన్ పవర్, మార్చి -17,**

పార్వతీపురం మున్సిపాలిటీలో ప్రతిరోజు కుళాయి నీరివ్వాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఓ బి సి జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, ఆ పార్టీ నాయకులు కోలా కిరణ్ కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవను కలిసి పార్వతీపురం మున్సిపాలిటీని వేధిస్తున్న తాగునీటి సమస్యపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించమన్నారు. ఈ సందర్భంగా వారు సబ్ కలెక్టర్ తో మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీలో వారానికి, పది రోజులకొకసారి కుళాయిలు వస్తున్నాయన్నారు. దీంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం వేసవి ప్రారంభం కావడంతో ఆ ఇబ్బందులు మరింత ఎక్కువయ్యాయన్నారు. కాబట్టి వేసవి అద్దటి లేకుండా ప్రతిరోజు కుళాయిలో తాగునీరు ఇవ్వాలన్నారు. ప్రజల నుండి ముక్కు పిండి ట్యాక్స్ వసూలు చేస్తున్నారని, తాగునీరు ఇవ్వటంలో ఎందుకు అంత అలసత్వమని ప్రశ్నించారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో సక్రమంగా మీరు ఇవ్వటం లేదన్నారు. సమయపాలన లేకుండా కొద్దిసేపు మాత్రమే ఇస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇచ్చే నీరు కూడా కొన్ని ప్రాంతాల్లో కలుషితమై వస్తుందన్నారు. క్లోరినేషన్ చేసిన శుద్ధమైన నీటిని కుళాయిల్లో ప్రతిరోజు విడుదల చేయాలన్నారు. తక్షణమే తగు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే బలిజిపేట మండలంలో తుమరాడ, బర్లి తదితర గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. జిల్లాలో వేసవి అద్దులు లేకుండా తాగునీరు అన్ని గ్రామాలకు పుష్కలంగా ఇవ్వాలన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. కలుషితం కాని శుద్ధమైన తాగునీటిని జిల్లా ప్రజలకు అందివ్వలన్నారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన సబ్ కలెక్టర్ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# హెూటల్ ,బార్ కళ్యాణ మండపాల యజమానులతో పోలీసుల సమావేశం





## వ్యాపార,వ్యాణిద్య సముదాయాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

### ద్వారక ఏసిపి అన్నెపు నర్సింహమూర్తి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 18:**నగర పోలీస్ కమిషనర్ శంక బ్రతబాగ్చి ఆదేశాలతో ఆరిలోవలోని ఎన్నిమంబా ఫంక్షన్ హాల్లో ఆరిలోవ సీఐ హెచ్. మల్లేశ్వరరావు ఏర్పాటు చేసిన హెూటల్ లు బార్ అండ్ రెస్టారెంట్ యజమానులతో నిర్వహించిన ఈ సమావేశానికి హెూటల్లు బార్ అండ్ రెస్టారెంట్ యజమాన్యాలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ద్వారక సబ్ డివిజన్ పరిధిలో ఉన్న హెూటల్లో అనేక అసాంఘికలాపాలు జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని అలాంటి కార్యకలాపాల పట్ల ఓటర్ల యజమానులు ప్రమాదంగా ఉండాలని కోరారు. హెూటల్ యజమానులు రూము ఇచ్చేటప్పుడు వాళ్ళ వివరాలు పూర్తిగా నమోదు చేసుకొని రూమ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి హెూటల్ , బార్ రెస్టారెంట్ యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. మైనర్ పిల్లలను పనిలో పెట్టుకోవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మెలగాలని నేరాలని నియంత్రించడంలో పోలీసులకు సహకరించాలని కోరారు. యజమానులు పనిలో పెట్టుకునే ముందు పూర్తి వివరాలు తీసుకొని పెట్టుకోవాలని కోరారు. ఎవరు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ద్వారక స్టేషన్ సీఐ డి. వెంకటరమణ, ఆరిలోవ స్టేషన్ ఎస్ఐ శంకర్ పాల్గొన్నారు.

# బోరువేశారు మోటరు మరిచారు

- గుత్తేదారుని నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారిన ఇంటింటి కొళాయిలు
- మోటార్ బిగించి నీటి సరఫరాను అందించాలని స్పందనలో కోరిన చిన్న కృష్ణాపురం గ్రామస్తులు

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 17 :**

చింతపల్లిమండలంలోని పెద్ద బరడ పంచాయితీ చిన్న కృష్ణాపురం(భీమన్న వీధి) గ్రామంలో తాగునీటి బోరుకు మోటార్ బిగించాలని గ్రామస్తులు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో స్థానిక ఎంపిడీవో శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ పాంగి రాము, గ్రామస్తులు లక్ష్మణ్, చిట్టిబాబు, భాస్కరరావు, సత్తిబాబులు మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా 2022 డిసెంబర్ 19న గ్రామంలో బోరు కొట్టడం జరిగిందని, దాంతోపాటు ట్యాంక్ నిర్మాణం చేపట్టారని, అదేవిధంగా ఇంటింటికి తాగునీటి కొళాయిలను బిగించడం జరిగిందన్నారు. కానీ కొట్టిన బోరుకు మోటార్ బిగించకపోవడంతో నూతనంగా నిర్మించిన ట్యాంకు అలాగే ఇంటింటి కుళాయిలు నిరుపయోగంగా మారాయన్నారు. ఇదే విషయమై 2023 అక్టోబర్ 20వ తేదీన పాడేరులో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వారికి తమ సమస్యను లిఖితపూర్వకంగా తెలియజేయడంతో పాటూ నీటిపారుదల శాఖ, ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయినప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి సమీపించినందువల్ల గ్రామంలో తాగునీటికి ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, గ్రామం బయట ఉన్న ఊట నీరే ప్రస్తుతం గ్రామస్తులకు దిక్కని, నేడు కాస్తున్న ఎండలకు అవీ ఎండిపోతే రాబోయే రోజుల్లో నీటి కోసం మరింత ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు. జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు కొళాయిలను అందించామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలకు వాస్తవ పరిస్థితులు కానరాకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామంలో బోరుకు మోటారు కనెక్షన్ బిగించి ట్యాంకుకు నీటి సరఫరా ఇచ్చి ఇంటింటికి త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు సంబంధిత గుత్తేదారుతో మాట్లాడతామని, త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# క్వారీ లారీ రైల్వే ట్రాక్‌ను ఢీకొన్న ఘటనపై ప్రత్యేక సమావేశం





క్వారీ, లారీ యజమానులతో సమీక్ష నిర్వహించిన సబ్ డివిజన్ డీఎస్పీ

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 17 :** తెల్లవారుజామున అనకాపల్లిలోని విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి వద్ద మార్చురు నుండి అనకాపల్లి వైపు రాళ్లను తరలిస్తున్న ఓ క్వారీ లారీ నిర్లక్ష్యంగా నడుపుతూ రైల్వే ట్రాక్‌ను ఢీకొనడంతో ట్రాక్ దెబ్బతిన్న ఘటన పై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తీవ్రంగా స్పందించారు. ఈ నేపథ్యంలో, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి శ్రావణి ఆధ్వర్యంలో క్వారీ యాజమాన్యం, లారీ యజమానులు, డ్రైవర్లతో పోలీస్ గెస్ట్ హౌస్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, అధిక లోడుతో ప్రయాణించే లారీలు, నిర్లక్ష్యంగా నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా క్వారీ లారీలు, గూడ్స్ లారీలు పై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు హెచ్చరించారు. గత నెలలో అనకాపల్లి ట్రాఫిక్, అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 లారీలను సీజ్ చేయడంతో పాటు ఆర్టీవో ద్వారా రూ.84,000/-, రూ.74,000/-, రూ.64,000/- వంటి భారీ జరిమానాలు విధించారు. లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి లారీ యజమానులు, డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి రవాణా నిబంధనలు, రహదారి భద్రతా నియమాల పై అవగాహన కల్పించారు.

భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు

డీఎస్పీ శ్రావణి అనవసర రహదారి ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ రవాణా నిబంధనలను పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని లారీ యజమానులు, డ్రైవర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, అశోక్ కుమార్, వెంకటనారాయణ, ఇతర పోలీసు అధికారులు, క్వారీ యాజమాన్యం, లారీ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడుతున్న అల్లంగిపడ గ్రామస్తులు







-ప్రభుత్వం తక్షణమే త్రాగునీటి సౌకర్యం కల్పించాలి.
-పెసా కమిటీ ఉపాధ్యక్షులు గణపతి, నింది, మొస్య.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 17.**

మండలంలో గల మాకవరం పంచాయితీ, అల్లంగి పడ గ్రామంలో గ్రామస్తులు తీవ్ర త్రాగు నీటి ఎద్దడితో అల్లాడుతున్నారని పెసా కమిటీ ఉపాధ్యక్షులు గణపతి, గ్రామస్తులు నింధి, మొస్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ మహిళలు ఒక కిలోమీటర్ దూరం వెళ్లి పారే గెడ్డ నుండి త్రాగునీటి సేకరిస్తున్నారని, తీవ్ర ఇబ్బందుల మధ్య త్రాగునీటి తెచ్చుకొనే పరిస్థితి గ్రామస్తులకు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ళ క్రితం పంచాయతీ నిధులతో మంచినీటి వాటర్ ట్యాంక్ ఉండేదని అది పూర్తిస్థాయిగా శిథిలావస్థలో చేరిందన్నారు. గ్రామంలో 45 కుటుంబాలకు గాను 180 మంది జనాభా కలిగి ఉన్నప్పటికీ త్రాగునీటి సౌకర్యం కల్పనకు ప్రభుత్వం విఫలమైందన్నారు. గత రెండేళ్ల క్రితం జలజీవన్ మిషన్ నిధులు 7.5లక్షల నిధులు మంజూరు కావడంతో సదరు కాంట్రాక్టర్ వాటర్ ట్యాంక్, వాటర్ పైప్ లు తెచ్చి అసంపూర్తిగా ఎక్కడ పడితే అక్కడ పడవేసి వెళ్లిపోయారని దీంతో గ్రామ మహిళలు త్రాగునీరు సేకరణకు పారే గెడ్డల వద్దకు వెళ్లి త్రాగునీరు సేకరణ చేసి ఆ నీటినే త్రాగునీరుగా వినియోగిస్తూ గ్రామాల్లో కొంతమంది అనారోగ్యాల భారిన పడుతున్నారని వివారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి గ్రామంలో జలజీవన్ మిషన్ నిధులు వెనక్కి వెళ్లకుండా పనులు ప్రారంభించి త్రాగునీరు సమస్య గ్రామంలో తీర్చాలని కోరారు. జిల్లా అధికారులు గిరిజన ప్రాంతంలో త్రాగునీటి ఎద్దడి లేదని పత్రిక ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఇలాంటి సమస్య వారికి పట్టావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి జిల్లా ఆర్డబ్ల్యు శాఖ అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలో తక్షణమే త్రాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మంగన్న, డోము, లొబ్బో, శ్యామ్ సుందర్, రమో తదితరులు పాల్గొన్నారు

# పి 4 సర్వేలు పరిశీలించిన ఎంపీడీవో



**పద్మనాభం.పెన్ పవర్, మార్చి 17 :**

మండలంలోని పలు గ్రామాలను మండల పరి షత్ అభివృద్ధి అధికారి ఎం .విజయ్ కుమార్ రేవిడి ,కోరాడ,బి. ఆర్. తాళ్లవలస ,రెడ్డిపల్లి సర్వే కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామపం చాయితీలో ఆకస్మిక పర్యటన చేసినారు ఈ పర్యటనలో భాగంగా పద్మనాభం మండలం లో జరుగుచున్న ప్రభుత్వ సర్వే కార్యక్రమంలు అనగా. పి 4 సర్వే వర్క్ ఫ్రం హెూం ఎం ఎస్ ఎం ఈ. గ్రామపంచాయతీ స్థాయిలో జరుగుతున్న పలు ప్రభుత్వ కార్యక్రమాలను ఆయన పరిశీలిం చారు సర్వేల పురోగతిని పర్యవేక్షించడం జరిగిం ది.సర్వేలను త్వరితగతిన పూర్తి చేయవలసిం దిగా పంచాయతీ కార్యదర్శిలకు. సచివాలయ సిబ్బందికి ఆదేశించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన ప్రోగ్రాం అధికారి వినోద్



**గుమ్మలక్ష్మీపురం మండలం 17, మార్చి పెన్ పవర్ :**దుడ్డుఖల్లు, రేగిడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పార్వతీపురం మన్యం జిల్లా, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం %ు జిల్లా టీబీ కంట్రోల్ ప్రోగ్రాం అధికారి, డాక్టర్ వినోద్ కుమార్ సోమవారం నాడు సందర్శించారు.

ఈ మేరకు ప్రస్తుతం మలేరియా జ్వరాలు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో రక్త పూతలు సరైన సమయానికి అందుతున్నాయా లేదని సంబంధిత ల్యాబ్ టెక్నీషియన్ లను అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మలేరియా కేసులో ఎక్కువ వస్తున్న కారణంగా జ్వరాల స్క్రీనింగ్ మరియు ఎన్. సి. డి.సి డి, టీబీ, మిగతా సర్వేలు ఎంతవరకు సక్రమంగా జరుగు తున్నాయి అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు,

ఈ మేరకు ఆయన మాట్లాడుతున్నా ప్రస్తుతం కన్నా వచ్చే సీజనల్ కు పూర్తిస్థాయిలో మందులు పంపిణీ చేస్తామని, అలాగే మలేరియా మీద కూడా ఎక్కువ దృష్టి సాధించాలని సిబ్బందికి ఆయన సూచించారు.

అంతే కాకుండా మలేరియా వల్ల ఏనీమియా కూడా గిరిజనులల్లో ఎక్కువ ఉంటుందని అన్నారు. మలేరియా అనేది డైరెక్ట్ గా రక్త కణాల్ని చొరవ చేస్తుందని, దానివల్ల ప్రస్తుతం రక్త హీనతతో ఉన్న వాళ్ళకు మరింత ఎక్కువ రక్తహీనత వస్తుందని సూచించారు.

అనంతరం దుడ్డుఖల్లు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించి, సిక్కు రూమ్, విద్యార్థుల యొక్క త్రాగునీరు,వసతి, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి విద్యార్థుల యొక్క రోజువారి మెనూ అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం అధికారి తో పాటు దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ :-శైలజ స్వాతి, ఎం.పి.హెచ్.ఈ.ఓ :- సత్యరాజు, హెల్త్ అసిస్టెంట్ :- గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి పదవ తరగతి పరీక్షలుప్రశాంతం.

685 మంది విద్యార్ధులకు 666మంది హాజరు.

19 మంది గైర్హాజరు.





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 17 :-**చింతపల్లి మండలంలోని మొదటిరోజు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం మొదటి రోజు జరిగిన ఈ పరీక్షలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180 మందికి శత శాతం హాజరయ్యారు. ఆశ్రమ బాలుర పాఠశాలలో 180 మంది విద్యార్థులకు 175 మంది, బాలికల ఆశ్రమ పాఠశాలలో 170 మంది విద్యార్థిని విద్యార్థులకు 161 మంది, బాలుర ఆశ్రమ పాఠశాల 2లో 155 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను 150 మంది హాజరైనట్టు చింతపల్లి మండల విద్యాశాఖ అధికారి పి. బి. వివి ప్రసాద్ తెలిపారు. మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాల్లో 685 మంది విద్యార్థిని విద్యార్థులకు 19 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాలేదని 666 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్టు ఆయన తెలిపారు. అలాగే దూరవిద్య ద్వారా 10పరీక్షలు రాస్తున్న వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు, బాలుర ఆశ్రమ పాఠశాల 1-10 మంది విద్యార్థులకు ఒకరు, బాలికల ఉన్నత పాఠశాల లో 26 మందికి ఇద్దరు, బాలుర ఉన్నత పాఠశాల 2 లో 12 మందికి ఒకరు చొప్పున పరీక్షలకు హాజరు కాలేదన్నారు. పది పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేసి పూర్తి పోలీసు బందోబస్తు ను ఏర్పాటు చేశారు.

# వైసీపీ ద్వారాలు తెరిచే ఉన్నాయ్...



**విజయవాడ, మార్చి 17, పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ పార్టీ కార్యాలయం గేట్లు ఓపెన్ చేస్తున్నారు. గతంలో పార్టీని వీడిన నేతలను ఒక్కొక్కరుగా చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీని వీడి వెళ్లిన వారిని తిరిగి చేర్చుకునేందుకు కూడా జగన్ సిద్ధమయినట్లు తెలిసింది. ఈ మేరకు సంకేతాలను పంపారు. గత ఎన్నికలకు ముందు, తర్వాత వివిధ కారణాలతో పార్టీని వీడి అనేక మంది సీనియర్ నేతలు పార్టీని వీడి వెళ్లారు. సామాజికవర్గంగానే మాత్రమే కాకుండా ఆర్థికంగా బలమైన నేతలు కూడా పార్టీని వీడివెళ్లారు. అయితే ఇతర పార్టీలకు వెళ్లిన నేతలు అక్కడ ఆనందంగా లేరు. అక్కడ వారికి ప్రాధాన్యత దక్కడం లేదు. మరొక వైపు వైసీపీకి అంతో ఇంతో మళ్లీ గ్రాఫ్ పెరుగుతుందని భావించి తిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని ప్రచారం జరుగుతుంది.. గత ఎన్నికల సందర్భంగా సీట్లు దక్కని వాళ్లు, జగన్ పోకడలను నచ్చని వాళ్లు పార్టీని వదిలి వెళ్లిపోయారు. కూటమి ఏర్పాటుతో తమ ఓటమి ఖాయమయిందని నమ్మిన నేతలు భవిష్యత్ లో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని భావించి తమ దారి తాము వెతుక్కున్నారు. జగన్ కూడా వెళ్లిపోయిన నేతలను ఎవరినీ ఆపలేదు. అలాగని రమ్మని పిలవడం లేదు. వారంతట వారు వస్తే మాత్రం తిరిగి పార్టీలో చేర్చుకుంటామని మాత్రం జగన్ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. నిన్న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎవరైనా వస్తానంటే తాను కాదంటానా? అని నవ్వుతూ ఆయన అనడంతో పార్టీని వీడిన నేతలను తిరిగి చేర్చుకుంటారన్న నమ్మకం నేతల్లో పెరిగింది.. ఆళ్ల రామకృష్ణారెడ్డి పార్టీని వీడి వెళ్లి వచ్చినా ఆయనను కూడా తిరిగి పార్టీలో చేర్చుకోవడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తాజాగా ఇప్పటికే రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని పార్టీలోకి చేర్చుకునేందుకు జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో కాపు రామచంద్రారెడ్డి వైసీపీని వీడి కాంగ్రెస్ లో చేరిపోయారు. తిరిగి ఆయన వస్తానని కబురు పంపడంతో జగన్ అందుకు అంగీకరించారంటున్నారు. ఒక ఫైన్ మార్నింగ్ కాపుకు వైసీపీ కండువా కప్పేందుకు సిద్ధమవుతున్నారు. కాపు రామచంద్రారెడ్డితో పాటు మరికొందరు నేతలు కూడా రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది తూ.గో నేత ఒకరిని... అంటే కూటమి పార్టీకి చెందిన నేతలు ఎవరూ రారు. ఒకవేళ వచ్చినా ఎన్నికలకు ముందు మాత్రమే వస్తారు. తూర్పుగోదావరి జిల్లాలో అసంతృప్తిగా ఉన్న ఒక నేతను పార్టీలో చేర్చుకోవడానికి కూడా జగన్ దూతలను పంపినట్లు తెలిసింది. గత ఎన్నికలలో ఆయనకు టిక్కెట్ రాకపోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తగిన

ప్రాధాన్యత దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారని గ్రహించి దూతలను పంపారని సమాచారం. దీంతో పాటు ఇతర పార్టీల నేతలను కూడా పార్టీలోకి

తీసుకుంటారని చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి కూడా అనేక మంది నేతలు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెబుతున్నారు. మొత్తం మీద ఫ్యాన్ పార్టీకి త్వరలో చేరికలు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతుంది.

# యనమల రామకృష్ణుడి శకం ముగిసినట్టేనా

**కాకినాడ, మార్చి 17, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీలో అత్యంత సీనియర్ నాయకుల్లో ఒకరు యనమల రామకృష్ణుడు.. తెలుగుదేశం ఆవిర్భావం నాటి నుంచి చట్టసభల్లో ఏదో ఒక పదవిలో కొనసాగుతూ వచ్చిన యనమలకు ప్రస్తుతం ఎమ్మెల్సీ పదవీకాలం ముగియడంతో ఏ పోస్టు లేకుండా పోయింది.. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న ఆయనకు ఈ సారి ఎమ్మెల్సీ పదవి రెన్యువల్ చేయలేదు.. దాంతో రాజకీయాల్లో యనమల రామకృష్ణుడి శకం ముగిసిందా అన్న చర్చ మొదలైంది. నాలుగు దశాబ్దాలకు పైబడిన రాజకీయ జీవితంలో తొలిసారి చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండాపోయిన యనమల పొలిటికల్ ఫ్యూచర్‌పై పెద్ద చర్చే జరుగుతోందిప్పుడు. టీడీపీలో అత్యంత సీనియర్ నేతలుగా కొనసాగుతున్న నేతల్లో యనమల రామకృష్ణుడు ఒకరు. అశోక్ గజపతి రాజు, యనమల రామకృష్ణుడు, షరీఫ్ వంటి సీనియర్లు టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నారు. యనమల రామృకృష్ణుడు తొలిసారి 1983లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఏదో ఒక చట్టసభకు ప్రాతినిధ్యం వహిస్తూనే ఉన్నారు. మంత్రిగా, స్పీకర్‌గా, ప్రధాన ప్రతిపక్ష నాయకుడి గా అనేక కీలకపదవులు నిర్వహించారు. 73 ఏళ్ల వయస్సులోనూ రాజకీయాల్లో యాక్టివ్ గానే ఉంటున్నారు. అయితే పార్టీలో యువతను ప్రోత్సహించాలనే కొత్త ఫార్ములాను టిడిపి ఈమధ్య ఆచరణ లో పెడుతోంది. దాని కారణంగా యనమల లాంటి సీనియర్లను పక్కన పెడుతున్నారు అనే ప్రచారం పార్టీలోనే సాగుతోంది. యనమల కుమార్తె దివ్య ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా తుని శాసనసభ్యురాలి గా ఉన్నారు. 1983 నుండి 2004 వరకూ 6 సార్లు ఎమ్మెల్యే గా యనమల రామకృష్ణుడు గెలిచిన నియోజకవర్గం అది. 2009 లో తొలిసారి ఓటమి చెందినా ఆయనకు కీలక పదవులు ఇచ్చి టీడీపీ గౌరవించింది. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు కూడా ఎమ్మెల్సీగా ఉన్న యనమలకు చంద్రబాబు మంత్రిపదవి కట్టబెట్టారు. పార్టీ అధికారంలో లేనప్పుడు సైతం పీఏసీ చైర్మన్ వంటి పదవులు ఇచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న యనమల రామకృష్ణుడి పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. అయితే ఈసారి ఆయనకు ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇవ్వకపోవడంతో పొలిటికల్ గా యనమల కెరీర్ కు చెక్ పడినట్టే అని ప్రచారం మొదలైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో యనమలకు మరోసారి అవకాశం దక్కుతుందని భావించారు. టీడీపీకి దక్కిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు బీసీలకు కేటాయించినా యనమలకు మాత్రం ఛాన్స్ దక్కలేదు. బీటీ నాయుడు, బీద రవిచంద్రలను బీసీ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎంపిక చేశారు. యనమల తుని నుంచి 2009 ఎన్నికల్లో తొలి సారి పరాజయం పాలయ్యారు. అప్పుడు కూడా చంద్రబాబు 2013లో ఆయన్ని ఎమ్మెల్సీని చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు యనమల శాసనమండలి సభ్యుడిగా కొనసాగుతూ వచ్చారు. అదీకాక యనమల బంధుగణానికి కూడా చంద్రబాబు పార్టీలో మంచి ప్రాధాన్యతే ఇచ్చారు. యనమల సన్నిహిత బంధువు , టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్‌యాదవ్ ప్రస్తుతం మైదుకూరు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. పుట్టా మహేష్‌కుమార్ ఏలూరు ఎంపీగా గెలిచారు. యనమల కూతురు తుని ఎమ్మెల్యేగా విజయం సాధించారుఅయినా తనకు టికెట్ దక్కకపోవడంపై యనమల ఎలా రియాక్ట్ అవుతారా అన్న అంశంపైనే పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వాస్తవానికి చంద్రబాబు తన కేబినెట్ లో యనమలకు అవకాశం ఇవ్వకపోవడంతో.. ఇప్పటికే యనమల ఒకింత అసంతృప్తితో ఉన్నట్లు కనిపిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి కొలువుదీరిన తరువాత కాకినాడ పోర్టు విషయంలో తెలుగుదేశం తీసుకున్న నిర్ణయాన్ని, అనుసరించిన విధానాన్ని వ్యతిరేకిస్తూ యనమల కొన్ని వ్యాఖ్యలు చేయడంతో ఆయన పార్టీకి దూరం జరుగుతున్నారా అన్న అనుమానాలు కూడా అప్పట్లో వ్యక్తం అయ్యాయిపొలిటికల్ గా ఎప్పుడు గుంభనంగా ఉండే యనమల రామకృష్ణుడు కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక

సమయంలో ఆయన తన అసహనాన్ని వ్యక్తం చేశారు. బీసీ కోటాలో ఆయన ఆ పదవి ఆశించారు. దక్కకపోయేసరికి కొంత అసంతృప్తికి లోనై అధ్యక్షుడికి లేఖ రాశారు. ఇక ఇప్పుడు తాజాగా ఆయనకు ఎమ్మెల్సీగా మరో అవకాశం ఇవ్వకపోవడంతో యనమల ఎలా రియాక్ట్ అవుతారన్న ఆసక్తి నెలకొంది. మరోవైపు యనమల పార్టీకి చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని హై కమాండ్ ఏదో ఒక కీలకపదవి ఇస్తుందని, లేదా 2027 లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సి స్థానాల్లో అయినా ఆయనకు చోటు కల్పిస్తారని యనమల సన్నిహితులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి చూడాలి యనమల పొలిటికల్ ఫ్యూచర్ ఎలా ఉండబోతుందో?

# తెలుగు యూనివర్సిటీ పేరు మార్పుపై రగడ..




**హైదరాబాద్, మార్చి 17, పెన్ పవర్:** ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు త్వరలో మారనుంది. బదులుగా ప్రముఖ తెలంగాణ కవి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును ఆ యూనివర్సిటీకి పెట్టనున్నారు. ఈ మేరకు తెలుగు విశ్వవిద్యాలయం చట్టానికి సవరణ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చి 15న అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టగా.. మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. గత సెప్టెంబరు 20న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సురవరం పేరు పెట్టాలని నిర్ణయించగా.. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేశాఉ. పదో షెడ్యూల్‌లో ఈ వర్సిటీ ఉండటంతో ఇప్పటివరకు పేరు మార్చలేదు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి కేవలం తెలంగాణ విద్యార్థులకు మాత్రమే ఈ యూనివర్సిటీలో ప్రవేశాలను పరిమితం చేశారు. దీంతో 1985 డిసెంబరు 2న స్థాపించిన తెలుగు యూనివర్సిటీ పేరును రేవంత్ ప్రభుత్వం మార్చిందితెలుగు యూనివర్సిటీకి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని శ్రీరాములు జయంతి సందర్భంగా కేంద్ర బండి సంజయ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు. అలాంటి మహనీయుని పేరును తొలగించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సురవరం ప్రతాప్‌రెడ్డి అంటే మాకు గౌరవం ఉంది. ఆయన తెలుగు భాష ఉన్నతికి కృషి చేశారు. తెలుగు భాషాభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పేరును జరిపితే బాగుంటుంది. కానీ వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆయనను అవమానించడం అవుతుంది. ఆంధ్రా మూలాలు ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించిన కాంగ్రెస్ సర్కారు.. ఎన్టీఆర్ పార్కు, కాసు బ్రహ్మానందరెడ్డి, నీలం సంజీవరెడ్డి పార్కుల పేర్లను, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం పేరును మార్చగలదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం తమ తప్పిదాన్ని సరిదిద్దుకొని తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపై ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడుకు చెందిన సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న జన్మించారు. మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో న్యాయవాద విద్య అభ్యసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన. 1952లో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా హైదరాబాద్ స్టేట్ శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఏడాదే 1953 ఆగస్టు 25న ఆయన మృతి చెందారు. ఆయన రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు 1955లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది.

## పది సూత్రాలతోనే పోస్టులు...

**తిరుపతి, మార్చి 17, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ నామినేటెడ్ పోస్టు భర్తీ విషయంలో కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తుండటంతో దిగువ స్థాయి నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాము పడిన కష్టానికి ఈసారైనా ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు. ఇటు కూటమిలోని అన్ని పార్టీలూ నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యేల నుంచి ముఖ్య నేతలు, కార్యకర్తల పేర్లను పంపాలని చంద్రబాబు నాయుడు సూచించడంతో వారు ఇప్పటికే అన్ని నియోజకవర్గాల నుంచి పేర్లు అయితే వచ్చాయి. పోటీ మాత్రం తీవ్రంగా ఉంది. ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై ఇంకా కసరత్తు కొనసాగుతుంది. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో చంద్రబాబు అనేక సూత్రాలను పాటిస్తున్నారు. ప్రాంతాలు, కులాలు, పార్టీల వారీగా పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమైన, ప్రాధాన్యత కలిగిన పోస్టులకు గత ఎన్నికల్లో సీట్లు దక్కని వారి పేర్లను కూడా పరిశీలిస్తున్నారు. వారిని కొంత కాలం నామినేటెడ్ పదవుల్లో ఉంచితే కొంతలో కొంత ఎమ్మెల్సీ, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ తగ్గుతుందని భావిస్తున్నారు. అందుకే మాజీ ఎమ్మెల్యేలను, గత ఎన్నికల్లో టిక్కెట్ రాని వారికి ముఖ్యమైన పోస్టుల్లో నియమించాలన్న ప్రతిపాదన ఒకటి ఆయన సీరియస్ గానే పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం కొన్ని ముఖ్యమైన నేతలకు ఇప్పటికే ఫోన్లు చేసి సమాచారం అందించి వారి అభిప్రాయాలను కూడా తీసుకున్నట్లు చెబుతున్నారు. రెండు హామీల విధివిధానాలపై చర్చ ప్రధాన దేవాలయాల్లో... ముఖ్యంగా ప్రధాన దేవాలయాల్లో బాగా కష్టపడి పనిచేసిన నేతలకు, కార్యకర్తలకు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో పాలకమండలిని భర్తీ చేసే ఉద్దేశ్యంతో ఉన్న ఆయన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులకు ముఖ్యమైన నేతలకు ఇవ్వాలని భావిస్తున్నారు. పోస్టులు తక్కువ, పేర్లు ఎక్కువగా ఉండటంతో మొదటి రెండు జాబితాల్లో రాని వారికి మలి జాబితాలో చోటు కల్పించాలని చూస్తున్నారు. ఎమ్మెల్యేల ప్రతిపాదనలతో పాటు తాను సొంతంగా నియోజకవర్గాల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆయన పేర్లను ఖరారు చేస్తుండటంతో పాటు లోకేశ్ సూచించిన వారికి కూడా కొంత ప్రాధాన్యత దక్కే అవకాశాలున్నాయి. దీంతో తమ్ముళ్లలో టెన్షన్ నెలకొంది. తమకు ఈసారైనా పదవులు వస్తాయా? రావా? అన్న దానిపై ఆందోళనలో ఉన్నారు.

## వర్మ త్యాగంపై సోషల్ మీడియాలో ఫైట్

**కాకినాడ, మార్చి 17 పెన్ పవర్:** జనసేన ఆవిర్భావ దినోత్సవం నాడు పిఠాపురంలో జరిగిన సమావేశం తర్వాత రాష్ట్రంలో కూటమిలోని ప్రధాన పార్టీలైన టీడీపీ, జనసేన క్యాడర్ మధ్య గ్యాప్ పెరిగింది. పిఠాపురం వేదికగా చేసిన వ్యాఖ్యలు రెండుపార్టీల క్యాడర్ సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకునే పరిస్థితి ఏర్పడింది. పార్టీ అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య కెమెస్ట్రీ బాగానే ఉన్నప్పటికీ క్యాడర్ మాత్రం పూర్తిగా ఈ సభ తర్వాత విడిపోయినట్లే కనిపిస్తుందని సోషల్ మీడియాలో పోస్టింగ్ లు చూస్తుంటే అర్థమవుతుంది. ఇద్దరు ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ ఎవరి వల్ల గెలుపు అనే అంశంపై తమకు తోచినట్లు పెడుతున్న కామెంట్స్ కాక రేపుతున్నాయ్. జయకేతనం సభలో పవన్ కల్యాణ్ తో పాటు నాగబాబు చేసిన వ్యాఖ్యలు ఉష్ణోగ్రతల కంటే గరిష్టంగా హీట్ ను రెండు పార్టీలలో పుట్టించిందనే చెప్పాలి. నాలుగు దశాబ్దాల చరిత్ర ఉన్న తెలుగుదేశాన్ని తానే నిలబెట్టానని పవన్ కళ్యాణ్ అన్న కామెంట్లు, వర్మను ఉద్దేశించి నాగబాబు పరోక్షంగానే చేసిన కామెంట్ల పైనే ఇప్పుడు సోషల్ మీడియాలో తమ్ముళ్లు బాధపడిపోతున్నారు. తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నలభై ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీని ఒకరు నిలబెట్టేదేంటని ప్రశ్నిస్తున్నారు. తమకు 175 నియోజకవర్గాల్లో ఓటు బ్యాంకు, క్యాడర్ బలంగా ఉందని, జనసేన ఎన్ని నియోజకవర్గాల్లో బలంగా ఉందో చెప్పాలంటూ నిలదీస్తున్నారు. ఈ విషయాలు తెలియకుండా మాట్లాడితే ఊరుకోబోమంటూ ఒకరకంగా వార్నింగ్ లు ఇచ్చినట్లే వారి కామెంట్స్ కనపడుతున్నాయి జనసేన క్యాడర్ కూడా ధీటుగానే సమాధానం ఇస్తుంది. నిజానికి జైల్లో ఉన్న చంద్రబాబును పవన్ కల్యాణ్ పరామర్శించడం దగ్గర నుంచి కూటమి ఏర్పాటు వరకూ ఆయన చేసిన కృషిని మరిచిపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. కష్టకాలంలో ఉన్న టీడీపీని పవన్ కల్యాణ్ ఆదుకున్న విషయాన్ని ఎవరైనా ఒప్పుకుని తీరాల్సిందేనని, ఆయన చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని నిలదీస్తున్నారు. తాము కష్టపడి పనిచేయడం, తక్కువ సీట్లకే పోటీ చేయడం, ఉభయ గోదావరి జిల్లాల్లో తమకు పట్టున్నా ఓటు చీలకుండా కూటమి గెలుపునకు కారణం ఎవరనివారు సోషల్ మీడియా వేదికగా అంటున్నారు. దీంతో .. కూటమి మధ్య అగాధం ఏర్పడుతుందనే ఆందోళన ఇరు పార్టీల నేతల్లో కనిపిస్తుంది. నాగబాబు విషయాన్ని పెద్దగా సీరియస్ గా తీసుకోకపోయినా.. వర్మ చేసిన త్యాగాన్ని ఆయన కించపర్చడం ఏంటని టీడీపీ క్యాడర్ గుర్రుగా ఉంది. గతంలో వర్మ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినప్పుడు ఎవరికి ఎన్ని ఓట్ల శాతం వచ్చాయో తెలుసుకుంటే బాగుంటుందని కూడా సూచిస్తున్నారు. కూటమి అంటే కలసి పోటీ చేయడం, కలసి పనిచేయడమేనని, అంతే తప్ప ఏ ఒక్కరి వల్లో విజయం సాధ్యం కాదని, రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని భావించి జనం ఓట్లేశారని తెలుగు తమ్ముళ్లు అంటున్నారు. ఇదే సమయంలో జనసేన ను కించపరిస్తే నష్టపోయేదే మీరేనంటూ జనసైనికులు కూడా హెచ్చరిస్తున్నారు. మొత్తం మీద జయకేతనం సభ మాత్రం రెండు పార్టీల క్యాడర్ లో గ్యాప్ మాత్రం బాగానే కనిపిస్తుంది. ఇద్దరూ సంయమనం పాటిస్తేనే మంచిదని, లేకుంటే ఇరువురికి నష్టమన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది.

### పోలీసులు జగన్ కు కొమ్ముకాస్తున్నారు

## దస్తగిరి భార్య ఆవేదన





**కడప, మార్చి 17, పెన్ పవర్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులు రెండు రాష్ట్రాల్లో ఎంతటి సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. హత్యకేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి భార్య షాబానా మీద దాడి జరిగింది. ఇద్దరు వైసీపీ మహిళా కార్యకర్తలు తన మీద దాడికి పాల్పడ్డారని దస్తగిరి భార్య వెల్లడించింది. పులివెందుల నియోజక వర్గంలోని తొండూరు మండలం మల్యాల గ్రామంలో తన మీద దాడి చేశారని తెలిపింది. మల్యాల గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లిన షాబానా మీద ఇద్దరు మహిళా కార్యకర్తలు ఇంట్లోకి చొరబడి ఉద్దేశ పూర్వకంగానే తనను బూతులు తిడుతూ దాడి చేశారని షాబానా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆమె ఓ వీడియోను విడుదల చేశారు. ప్రశాంతంగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ పాలనలో జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. కొందరు మహళలు తన ఇంట్లోకి చొరబడి.. ఇష్టానుసారంగా దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారని షాబానా తెలిపారు. వాళ్లు అంతటితో ఆగకుండా ఏడాదిలోపు నీ భర్త దస్తగిరిని నరికేస్తామని ఇద్దరు వైసీపీ కార్యకర్తలు హెచ్చరించారని షాబానా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. జగన్, అవినాష్ రెడ్డికి వ్యతిరేకంగా నీ భర్త మాట్లాడేంత ధైర్యం ఎక్కడికి వచ్చిందంటూ విచక్షణా రహితంగా కొట్టారని ఆమె తెలిపారు. అదే సమయంలో మరో ఇంట్లో ఉన్న దస్తగిరి సమాచారం అందుకుని వెంటనే ఘటనా స్థలానికి గన్ మెన్లతో వచ్చినప్పటికీ ఇద్దరు మహిళలు ఏ మాత్రం తగ్గకుండా దంపతుల ఇద్దరిపై ఇష్టానుసారంగా మాట్లాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తొండూరు పులివెందుల రూరల్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ వాళ్లు ఇంతవరకు కేసు నమోదు చేయలేదని షాబానా వాపోయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..“ జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డికి వ్యతిరేకంగా దస్తగిరి మాట్లాడుతారా ? అంటూ విచక్షణారహితంగా కొట్టారు. మల్యాల గ్రామానికి చెందిన శంషున్, పర్వీన్ లను ఎవరు పంపితే నా మీద దాడి చేశారో పోలీసులు తేల్చాలి. వివేకా వాచ్‌మెన్ రంగన్న చనిపోయిన తర్వాత నా భర్తను చంపాలని చూస్తున్నారు. సంవత్సరంలో చంపేస్తాము. ముక్కలు ముక్కలుగా నరికేస్తామన్నారు. జగన్, అవినాష్ రెడ్డిల మీద తప్పుడు సాక్ష్యం చెప్పి జైలుకు పోయి వచ్చిన తర్వాత హారతులు ఇస్తావా.. అంటూ నన్ను విచక్షణారహితంగా బూతులు మాట్లాడుతూ కొట్టారు. దస్తగిరిని చంపిన నాలుగేళ్ల తర్వాత నన్ను చంపుతామన్నారు. ఇద్దరు మహిళలు పదే పదే అవినాష్ రెడ్డి పేరు ప్రస్తావించారు. ఘటన జరిగి 3 రోజులైనా ఇప్పటి వరకు పోలీసులు కేసు నమోదు చేయలేదు” అని షబానా ఆవేదన చెందారు.

# హ్యారీ బ్రూక్‌పై రెండేళ్ల నిషేధం.. మొయిన్ అలీ ఇలా అనేశాడేంటి!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్ యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్?పై బీసీసీఐ నిషేధం విధించిన సంగతి తెలిసిందే. అర్ధాంతరంగా ఐపీఎల్ నుంచి తప్పుకోవడంతో బ్రూక్ పై రెండేళ్ల పాటు ఐపీఎల్?లో ఆడే అవకాశం లేకుండా బ్యాన్ చేసింది. దీని ప్రకారం ఈ ఇంగ్లీష్ యువ బ్యాటర్ 2025, 2026 ఐపీఎల్ సీజన్స్?లో ఆడడానికి వీలు లేదు. వేలంలో ఫ్రాంచైజీలు ఆటగాళ్లను కొనుగోలు చేసిన తర్వాత.. ఆ ఆటగాడు గాయపడితే తప్ప ఇతర ఏ కారణంతో విదేశీ ఆటగాళ్లు వైదొలిగినా రెండేళ్ల నిషేధం తప్పదని ఐపీఎల్ నియమనిబంధనల్లో స్పష్టంగా ఉంది. ఈ రూల్ విధించిన తర్వాత నిషేధం ఎదర్కొన్న తొలి ఆటగాడు బ్రూక్. బ్రూక్ పై నిషేధం విధించడడంతో ఇంగ్లాండ్ మాజీ ఆల్ రౌండర్ మొయిన్ అలీ బీసీసీఐ రూల్ ను సమర్థించాడు. ఈ ఇంగ్లీష్ ఆల్ రౌండర్ నిషేధం ఖచ్చితంగా 'కఠినమైనది' కాదని చెప్పాడు. అలీ మాట్లాడుతూ.. "గతంలో చాలా మంది విదేశీ ఆటగాళ్లు ఇలాగే చేశారు. ఆపై తిరిగి వచ్చి మెరుగైన ఆర్థిక ప్యాకేజీని పొందారు. ఇలాంటి విషయాలు గందర గోళానికి గురి చేస్తాయి. బ్రూక్ తప్పుకోవడంతో ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ తమ ప్రణాళికలన్నింటినీ మార్చుకోవడం చాలా కష్టంతో కూడుకున్నది. కుటుంబ కారణాల వల్ల లేదా గాయం వలన తప్పుకుంటే అది వేరుగా ఉండేది. కానీ బ్రూక్ కారణం వేరుగా ఉంది. ఈ విషయంలో నేను బీసీసీఐ రూల్ తో ఏకీభవిస్తున్నాను". అని మొయిన్ చెప్పుకొచ్చాడు.

బ్రూక్ ఐపీఎల్

కంటే దేశానికే ఎక్కువగా ప్రాధాన్యమిచ్చాడు. ఇంగ్లాండ్ క్రికెట్ పైనే ఆడడంపై తాను దృష్టి పెట్టినట్టు ఖరాఖండిగా చెప్పేశాడు. బ్రూక్ ప్రస్తుతం ఇంగ్లాండ్ టెస్ట్ జట్టులో రెగ్యులర్ ప్లేయర్. జూన్ నెలలో ఇండియాతో ఇంగ్లాండ్ ఐదు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడనుంది. 2025-27 టెస్ట్ ఛాంపియన్స్ షిప్ లో భాగంగా ఇంగ్లాండ్ ఆడుతున్న తొలి సిరీస్ ఇది. ఈ సిరీస్ పైనే బ్రూక్ తన పూర్తి దృష్టి పెట్టనున్నట్టు తెలుస్తుంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ హ్యారీ బ్రూక్ ను రూ. 6.25 కోట్లకు దక్కించుకుంది. బ్రూక్ స్థానంలో ఢిల్లీ ఇంకా ఎవరినీ తీసుకోలేదు. ఐపీఎల్ నుంచి తనకు తప్పుకోవడంపై ఢిల్లీ క్యాపిటల్స్ కు బ్రూక్ క్షమాపణలు తెలిపాడు.

# మా టైమ్ వస్తుంది.. వరుసగా ఐదు ఐపీఎల్ టైటిల్స్ కొడతాం: రూ. 11 కోట్ల RCB ప్లేయర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. విరాట్ కోహ్లీ, డివిలియర్స్, గేల్ లాంటి ఆటగాళ్లు ఈ జట్టుకు ఆడడం వలన ఫాలోయింగ్ అమాంతం పెరిగింది. ఎంత క్రేజ్ ఉన్నప్పటికీ ఐపీఎల్ మొదటి సీజన్ నుంచి ఆర్‌సీబీకి టైటిల్ అనేది అందని ద్రాక్షే. ప్రతిసారి ఎన్నో ఆశలతో టోర్నీలోకి అడుగుపెట్టడం, బొక్కాబోర్లా పడడం ఆ జట్టుకు పరిపాటి. ఆటగాళ్లను మార్చినా.. కెప్టెన్లను మార్చినా.. ఆఖరికి ఆ జట్టు కోచ్ ను మార్చినా.. ఫలితం మాత్రం మారడం లేదు. 2016 లో ఫైనల్లో విజయం అంచు వరకు వచ్చి ఓడిపోయింది.గత సీజన్ లో వరుసగా 7 మ్యాచ్ ల్లో గెలిచి ప్లే ఆఫ్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకున్న ఆర్సీబీ.. ఎలిమినేటర్ మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడిపోయింది. మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానున్న సీజన్ లో ఈ సారి కొత్త జట్టుతో బరిలోకి దిగుతుంది. కోహ్లీ, యష్ దయాల్, పటీదార్ మినహాయిస్తే ఈ సారి జట్టు మొత్తం మారిపోయింది. దీంతో ఈ సీజన్ లో అయినా ఆ జట్టు టైటిల్ అందుకోవాలని ఫ్యాన్స్ భావిస్తున్నారు.ఈ సారి ఆర్సీబీ టైటిల్ గెలిపించడమే తన లక్ష్యమని.. ఆ జట్టులో చేరిన కొత్త వికెట్ కీపర్ జితేష్ శర్మ సీజన్ కు ముందు ధీమా వ్యక్తం చేశాడు.

జితేష్ దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లీ పట్ల తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖూా%) కలను పంచుకున్నాడు. క్రిక్‌స్టాసీతో ప్రత్యేక పాడ్‌కాస్ట్‌లో మాజీ పంజాబ్ కింగ్స్ (%ూదీఖూ%) స్టార్ ఈ విధంగా మాట్లాడాడు. " ఈ సీజన్ ఐపీఎల్ గెలవాలనుకుంటున్నా. గెలిచి విరాట్ కోహ్లీకి అంకితమిస్తాను. ఆర్సీబీ జట్టుకు ఫినిషర్ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ సీజన్ లో మేము 14 మ్యాచ్ ల్లో 11 మ్యాచ్ లు గెలుస్తాం. మా టైం వచ్చి ఒక్కసారి ఆర్సీబీ టైటిల్ గెలిస్తే వరుసగా ఐదు సీజన్ లలో టైటిల్స్ గెలుస్తుంది". అని జితేష్ అన్నాడు.ఇదిలా ఉండగా ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో జితేష్ శర్మను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ 11 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మెగా వేలంలో మొత్తం 19 మంది ప్లేయర్లను కొనుగులు చేసింది. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ ను అత్యధికంగా రూ.12.50 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. ఈ సీజన్ లో తమ తొలి మ్యాచ్ ను డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ తో తలపడనుంది. ఈ సీజన్ కు ఇదే తొలి మ్యాచ్ కావడం విశేషం.

# అనుభవానికే ఓటు.. వైస్ కెప్టెన్‌ను ప్రకటించిన ఢిల్లీ క్యాపిటల్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ తమ వైస్ కెప్టెన్ ను ప్రకటించింది. ఇటీవలే ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను కెప్టెన్ గా నియమించిన ఢిల్లీ ఫ్రాంచైజీ.. సోమవారం (మార్చి 17) తమ జట్టుకు వైస్ కెప్టెన్ ఎవరో రివీల్ చేసింది. గత సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు కెప్టెన్ గా చేసిన సౌతాఫ్రికా బ్యాటర్ ఫాఫ్ డు ప్లెసిస్‌ను తమ వైస్ కెప్టెన్ గా నియమిస్తూ అధికారికా ప్రకట చేసింది. సోమవారం మధ్యాహ్నం వారి అధికారిక ఎక్స్ లో పోస్ట్ చేస్తూ ఈ విషయాన్ని ధృవీకరించింది. 2025 నవంబర్ 25న జరిగిన మెగా వేలంలో మాజీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫాఫ్ డుప్లెసిస్ ను రూ. 2 కోట్ల కనీస ధరకు ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. మొదట్లో ఈ సఫారీ బ్యాటర్ ను కొనడానికి ఏ ఒక్కరు కూడా ఆసక్తి చూపించకపోవడం విచారకరం. చివరికి ఢిల్లీ క్యాపిటల్స్ అతన్ని కనీస ధర రూ. 2 కోట్లకు దక్కించుకుంది. డుప్లెసిస్ పై నమ్మకం ఉంచడమే కాదు అతనికి ఏకంగా వైస్ కెప్టెన్ గా నియమించడం విశేషం. డుప్లెసిస్ ఐపీఎల్ మూడు సీజన్ ల పాటు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు కెప్టెన్ గా చేసిన అనుభవం ఉంది. బ్యాటర్ గాను అద్భుతంగా రాణించగల ఈ సౌతాఫ్రికా ఆటగాడిపై ఢిల్లీ క్యాపిటల్స్ భారీ ఆశలే పెట్టుకుంది. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ కు కేఎల్ రాహుల్, మిచెల్ స్టార్క్ రూపంలో ఆ జట్టు బలంగా కనిపిస్తుంది. డుప్లెసిస్ చేరడంతో ఆ జట్టు బలం పెరగనుంది. ఐపీఎల్ 2024 సీజన్ లో డుప్లెసిస్ బాగా ఆడినప్పటికీ అతని మీద బెంగళూరు జట్టు నమ్మకం ఉంచలేదు. రిటైన్ చేసుకోకుండా వేలంలో అతన్ని రిలీజ్ చేసింది. గత సీజన్ లో రూ. 7 కోట్లకు ఆర్సీబీ తరపున ఆడాడు. ప్రస్తుత ప్రపంచ క్రికెట్ లో ఈ సౌతాఫ్రికా ప్లేయర్ సూపర్ ఫామ్ లో ఉన్నాడు. అబుదాబి టీ20 లీగ్ లో అదరగొట్టాడు.

**ఐపీఎల్ 2025 ఢిల్లీ క్యాపిటల్స్ స్క్వాడ్**

అభిషేక్ పోరెల్, ఫాఫ్ డు ప్లెసిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్, డోనోవన్ ఫెరీరా, అజయ్ మండల్, మన్వంత్ కుమార్, అశుతోష్ శర్మ, మాధవ్ తివారీ, దుష్మంత చమీర, కుల్దీప్ యాదవ్, నివేద్‌రాజ్ కుమార్, మిచెల్ స్టార్క్, త్రిపురాన విజయ్

వైట్‌లో గార్జియస్ కావ్యా థాపర్ విజన్



# 'హిట్ 3'.. నాని గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడు!

నాని హీరోగా నటించనున్న 'హిట్ 3' సినిమా గురించి రోజుకో కొత్త అప్డేట్ బయటికి వస్తోంది. మొదటి రెండు భాగాల్లో వరుసగా విశ్వక్ సేన్, అడివి శేష్‌లు లీడ్ రోల్స్ చేసిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ఫ్రాంచైజీలో.. ఇప్పుడు నాని మెయిన్ లీడ్‌గా వస్తుండటం సినిమాపై అంచనాలను పెంచేసింది. ఇదే సర్‌ప్రైజ్‌కు తోడు.. ఈ సినిమాలో మరో ఆసక్తికరమైన నటుడిని తీసుకొచ్చినట్టు సమాచారం. సినిమా కేవలం తెలుగు ప్రేక్షకులకు మాత్రమే కాకుండా.. పాన్ ఇండియా రేంజ్‌లో ఆకట్టుకునేలా ఉండబోతోందట.దర్శకుడు శైలేష్ కొలను ఈసారి కథను మరింత విస్తృతంగా అందరికి కనెక్ట్ అయ్యేలా డిజైన్ చేశారని సమాచారం. కాశ్మీర్ నుంచి బీహార్ వరకు విస్తరించిన కథాంశంతో, ఇండియా మొత్తం తిరిగే ప్లాన్‌లో ఉన్నట్లు టాక్. ఇందులో హిందీలోనే మాట్లాడే ఒక క్యారెక్టర్ కాస్త హైలెట్ అవుతుందట. ఇక అందుకు అవసరమయ్యే క్యారెక్టర్‌కు ఒక ప్రముఖ నటుడిని తీసుకున్నారట. అతను మరెవరో కాదు, 'సూపర్ బాయ్స్ ఆఫ్ మలేగావ్' ఫేమ్ సాకిబ్ అయూబ్ అని తెలుస్తోంది. నానికి ఏ క్యారెక్టర్ కోసం ఏం కావాలో స్పష్టంగా తెలుసు. అందుకే తన వాయిస్, యాక్టింగ్ పరంగా బాగా కనెక్ట్ అయ్యేలా చేసినట్టు చెబుతున్నారు. సినిమా ప్రీ ప్రొడక్షన్ సమయంలోనే సాకిబ్‌ను ఈ పాత్రకు తీసుకోవాలని నాని డిసైడ్ అయ్యాడట.



మొదటిసారి నానితో కలిసి పనిచేసే అవకాశం రావడంతో, సాకిబ్ ఆశ్చర్యపోయాడట. కానీ షూటింగ్ మొదలైన తర్వాత ఆయన నాని వర్కింగ్ స్టైల్, పర్ఫెక్షన్ చూసి నానికి అంతం రిస్పెక్ట్ ఎందుకు ఇస్తారో అర్థమైందని అంటున్నాడు. సినిమా పాన్ ఇండియా లెవల్లో నిర్మించబోతుండటంతో.. ఇందులోని పాత్రలకు మరింత ప్రాముఖ్యత పెరిగిందట.'హిట్ 3'లో నాని చేసే పాత్రలో భారీ యాక్షన్ ఎలిమెంట్స్ ఉంటాయని టాక్. ఇదివరకు వచ్చిన రెండు పార్ట్స్‌లోనూ డిటెక్టివ్ థ్రిల్లర్ టోన్ ఎక్కువగా ఉండగా.. ఈసారి మాత్రం స్టోరీ మలుపులు మరింత థ్రిల్లింగ్‌గా ఉండబోతున్నాయి. పైగా గత సినిమాల కంటే స్క్రీన్‌ప్లేలో ఇన్వెస్టిగేషన్‌ను మళ్లీ కొత్తగా ట్రై చేసినట్టు తెలుస్తోంది. హిందీ బాషా నేపథ్యంతో కూడిన క్యారెక్టర్ కావడం వల్ల సాకిబ్ ఈ సినిమా కోసం స్పెషల్‌గా వాయిస్ ట్రైనింగ్ కూడా తీసుకున్నాడట.ఇక నాని 'హిట్ 3'కి మాత్రమే కాదు, ఈ ఫ్రాంచైజీకి నిర్మాతగా ఉండడం అతనికి స్పెషల్ క్రెడిట్ తెచ్చిపెట్టింది. గతంలో వచ్చిన రెండు భాగాలూ నాని బ్యానర్‌లోనే వచ్చాయి. కానీ ఈసారి మూడో పార్ట్‌లోనే మెయిన్ లీడ్‌గా నటిస్తూ మరో ప్రయోగం చేస్తున్నాడు. ఇది కచ్చితంగా సినిమాకు మరింత బలం ఇవ్వబోతుంది. థ్రిల్లర్ జానర్‌కు టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యాన్ని నాని ఎలాగైనా మరింత ప్రామాణికంగా ఉపయోగించుకోవాలని ప్లాన్ చేస్తున్నాడు.ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా 2025లో విడుదల కానుంది. అందులోనూ హిట్ ఫ్రాంచైజీ గత రెండు సినిమాలకు బాగా పేరు రావడం, టెక్నికల్ వాల్యూస్ పరంగా చాలా హై స్టాండర్డ్స్‌లో ఉండటంతో 'హిట్ 3'పై భారీ అంచనాలు ఉన్నాయి. మరి, నాని ప్రధాన పాత్రలో వచ్చిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

రాశి ఖన్నా యొక్క అద్భుతమైన క్లిక్‌లు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com